



# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 04-10-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 23 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## వాజ్‌పేయ్ స్వప్నాన్ని సహకారం చేశాం

- అటల్ టన్నెల్.. సరిహద్దులకు అదనపు బలం
- అటల్ సొరంగాన్ని ప్రారంభించిన మోదీ






హిమాచల్ ప్రదేశ్ : హిమాచల్ ప్రదేశ్ రోహ్‌తాంగ్ పాస్ వద్ద నిర్మించిన అటల్ సొరంగమార్గాన్ని ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. మనాలీ -లేహ్ మధ్య దీనిని నిర్మించారు. ఫిర్ ఫంజల్ పర్వత శ్రేణిలో సముద్ర మట్టానికి 3 వేల మీటర్ల(10 వేల అడుగులు) ఎత్తులో ఈ టన్నెల్‌ను నిర్మించారు. 9.02 కిలోమీటర్ల పొడవైన ఈ సొరంగ మార్గానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి పేరు పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తైన ప్రాంతంలో చేపట్టిన ఈ టన్నెల్ నిర్మాణానికి రూ.3,500 కోట్లు వెచ్చించారు. భౌగోళిక పరిస్థితులు, వాతావారణం కారణంగా నిర్మాణం పనులు ఆలస్యమయ్యాయి.

**వాజ్‌పేయ్ స్వప్నాన్ని సహకారం చేశాం : ప్రధాని**

అటల్ టన్నెల్ నిర్మాణం పూర్తి చేసి వాజ్‌పేయి స్వప్నాన్ని సాకారం చేశామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శనివారం రోహ్‌తాంగ్ పాస్ వద్ద అటల్ టన్నెల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సొరంగమార్గం అందుబాటులోకి రావడంతో కోట్ల మందికి ప్రయోజనం చేకూరుతుంది. మనాలీ-లేహ్ మధ్య ప్రమాణానికి 3 నుంచి 4 గంటల సమయం ఆదా అవుతుంది. ఢిల్లీ ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సమయం తగ్గుతుందని ప్రధాని తెలిపారు. సరిహద్దులకు అదనపు బలం సైతం చేకూరుతుందని పేర్కొన్నారు.

అతిఎత్తైన ప్రాంతంలో ప్రపంచంలోనే అతిపొడవైన ఈ టన్నెల్‌ను ఎంతో వేగంగా నిర్మించాం. 26 ఏళ్లలో జరగాల్సిన పనిని కేవలం ఆరేండ్లలో పూర్తి చేశామని చెప్పారు. సరిహద్దులో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. లద్దాఖ్‌లోని దౌలత్‌బాగ్ ఓల్డీలో మౌలిక వసతులు కల్పించాం. విమానాలు, హెలికాప్టర్లు దిగేందుకు సౌకర్యాలు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. రహదారుల అనుసంధానం దేశ ప్రగతిలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. ఎన్నోకష్టాలకు, వ్యయప్రయాసల కోర్చి టన్నెల్‌ను నిర్మించామని వెల్లడించారు. నిర్మాణంలో పాలుపంచుకున్న ఇంజినీర్లను, సిబ్బందిని, అధికారులను ఆయన అభినందించారు.

**అంతర్జాతీయంగా గుర్తింపు..**

జూన్ 3, 2000 సంవత్సరంలో నాటి ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయ్ ఈ టన్నెల్ నిర్మాణానికి పచ్చజెండా ఊపారు. మే 26, 2002లో దీని నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. రోహ్‌తాంగ్ టన్నెల్‌కు 2019లో అటల్ టన్నెల్‌గా

తరువాయి 2లో..

## సీఎం జగన్ మామ ఈసీ గంగిరెడ్డి మృతి

ఈసీ గంగిరెడ్డికి సీఎం జగన్ నివాళి

ప్రజాసేవకు చిరునామా.. ఈసీ గంగిరెడ్డి



హైదరాబాద్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మామ, ప్రముఖ వైద్యులు ఈసీ గంగిరెడ్డి మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. కాగా.. గంగిరెడ్డి సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి. ఆయన పులివెందులలో ప్రముఖ వైద్యులు. ఈయనకు పేదల డాక్టర్‌గా మంచి గుర్తింపు ఉంది. 2001-2005లో పులివెందుల ఎంపీపీగా కూడా పనిచేశారు. 2003లో రైతులకు రబీ విత్తనాల కోసం పులివెందుల నుంచి కడప కలెక్టరేట్ వరకూ ఈసీ గంగిరెడ్డి పాదయాత్ర చేశారు.

గత కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఈసీ గంగిరెడ్డి మృతి చెందడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పులివెందులకు రానున్నారు. పులివెందులలోని వైఎస్ సమాధుల తోటలో ఇవాళ మధ్యాహ్నం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నారు. పేదల డాక్టర్‌గా ఖ్యాతి పొందిన ఈసీ గంగిరెడ్డి మరణంతో పులివెందుల ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సీఎం వైఎస్ జగన్ మామ ఈసీ గంగిరెడ్డి మృతిపట్ల వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి సంతాపం ప్రకటించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. డాక్టర్‌గానే

తరువాయి 2లో..

## కోవిడ్ షీల్డ్ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్ ప్రారంభం

**కేజీహెచ్ ఆస్పత్రి సూపరింటెండ్ డాక్టర్ సుధాకర్**

విశాఖపట్నం : విశాఖ కేజీహెచ్, ఆంధ్రా మెడికల్ కాలేజీల్లో కోవిడ్ షీల్డ్ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్ ప్రారంభం అయినట్లు కేజీహెచ్ ఆస్పత్రి సూపరింటెండ్ డాక్టర్ సుధాకర్ తెలిపారు. ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ, సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేసిన కోవిడ్ షీల్డ్ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. కేజీహెచ్‌తో పాటు మరో 17 చోట్ల క్లినికల్ ట్రయల్స్ చేస్తున్నామన్నారు. విశాఖ కేజీహెచ్‌లో 100 మందిపై క్లినికల్

తరువాయి 2లో..

## రుణగ్రహీతలకు కేంద్రం భారీ ఊరట!

**మారటోరియం వ్యవధిలో వడ్డీపై వడ్డీ మాఫీకి అంగీకారం**



దిల్లీ: వివిధ రుణాలపై మారటోరియం సమయంలో చెల్లించాల్సిన వడ్డీ విషయంలో కేంద్రం రుణగ్రహీతలకు ఊరటనిచ్చింది. వడ్డీపై వడ్డీ వదులుకునేందుకు సిద్ధమని స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. రుణగ్రహీతలకు మారటోరి యం ఫలాలు అందాలంటే వడ్డీ భారం భరించడం తప్ప ఇంకో పరిష్కార మార్గం లేదని ఈ సందర్భంగా కేంద్రం అభిప్రాయపడింది.

మారటోరియం వ్యవధి అయిన మార్చి నుంచి ఆగస్టు వరకు ఈ మాఫీ వర్తిస్తుందని కేంద్రం తెలిపింది. రూ.రెండు

తరువాయి 2లో..

## శౌర్య అణు క్షిపణి పరీక్ష విజయవంతం



ఒడిశా: మరో అణు సామర్థ్య క్షిపణిని భారత్ విజయవంతంగా పరీక్షించింది. కొత్తగా అభివృద్ధిచేసిన శౌర్య న్యూక్లియర్ బాలిస్టిక్ క్షిపణిని ఒడిశాలోని బాలాసోర్ తీరంలో విజయవంతంగా పరీక్షించింది. భూతలం నుంచి భూతలంపైకి ప్రయోగించే ఈ క్షిపణికి 800 కి.మీ. దూరంలోని

తరువాయి 2లో..

## ఆక్రమణలు తొలగిస్తే కక్ష సాధింపులని బాబు మాట్లాడటం సిగ్గుచేటు

- ఆక్రమణ గోడ తొలగిస్తే.. విశాఖలో భూకంపం వచ్చినట్లు ఎల్లో మీడియాలో రాద్ధాంతమా!
- చంద్రబాబులా సీఎం జగన్ ఎవరి కొంపలు కూల్చలేదు, ఎవరి పార్టీని లాక్కోలేదు.
- ప్రభుత్వం చేసే మంచి జనంలోకి వెళ్లకూడదనే.. పూటకో అంశాన్ని తెరపైకి తెచ్చి డ్రామాలు టీడీపీ మైండ్ డైవర్షన్ రాజకీయం చేస్తుంది
- సబ్బం హరి తప్పు చేసి, పైగా ఆకు రౌడీలా పులి వేషాలు వేస్తున్నాడు.
- సబ్బం హరి తనకు తాను మేధావి అనుకుంటున్నాడు.. నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం
- ఈ ప్రభుత్వానికి ఎవరిపైనా కక్ష లేదు.. తప్పు చేస్తే ఏ ఒక్కర్నీ వదిలిపెట్టం.
- ఏడాదిలోనే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 90 శాతంకు పైగా అమలు చేసి చరిత్ర సృష్టించిన ఏకైక సీఎం వై.ఎస్ జగన్

**రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు(అవంతి)**



విశాఖపట్నం: ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని భారీ కట్టడాలు నిర్మించుకుని విలాసాలు చేస్తున్న అక్రమ కట్టడాలు తొలగిస్తే కక్షసధింపు చర్యలు అంటూ చంద్రబాబు మాట్లాడటం విడ్డూరంగా ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్ బాబు వ్యాఖ్యలపై మండిపడ్డారు. ముఖ్యమంత్రిని, విజయసాయిరెడ్డిపై టీడీపీ నేత సబ్బం హరి ఒక వీధి రౌడీ, ఆకు రౌడీలా మాట్లాడిన వ్యక్తిగత దూషణలను తీవ్రంగా ఖండిస్తున్నాం. నా మీద పోటీ చేసి ఓడిపోయిన సబ్బం హరి గురించి ఎవరూ పట్టించుకోరు. ఆయన గురించి పట్టించుకోవాల్సిన అవసం కూడా ఎవరికీ లేదు. ఆయన గురించి ఆయనే ఎక్కువగా ఊహించుకుని ఎక్కువ మాట్లాడుతున్నాడు. సామాన్యమైన కుటుంబం నుంచి వచ్చి ఎంపీగా పనిచేసిన వ్యక్తి.. ఈరోజు ఒక వీధి రౌడీలా మాట్లాడాడు, ఒక కార్పొరేటర్ స్థాయి వ్యక్తి కూడా అలాంటి భాష మాట్లాడడు. సబ్బం హరి మాట్లాడితే.. దానికి ప్రతిపక్ష నేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్, టీడీపీ నేతలు బండారు సత్యనారాయణ, అయ్యన్నపాత్రుడు.. వీళ్ళంతా ఆయనకు మద్దతుగా మాట్లాడటం, వాటిపై మీడియాలో ఇస్తున్న కవరేజ్ చూస్తే.. దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టిన గాంధీ గారి గురించి నిన్న గాంధీ జయంతి రోజున కూడా ఇవ్వని

తరువాయి 4లో..



# 5లోగా అధ్యాపక పోస్టుల పునరుద్ధరణ

శ్రీకాకుళం : జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న ఒప్పంద అధ్యాపకుల పోస్టుల పునరుద్ధరణకు ఈ నెల 5వ తేదీ సాయంత్రం 5.00గం.ల్లోగా దరఖాస్తులు చేసుకోవాలని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.శ్రీరాములు పేర్కొన్నారు. ఈ మేరకు

శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత విద్యా సంవత్సరంలో మార్చి నెలాఖరు వరకు పనిచేసిన వారు మాత్రమే అర్హులుగా గుర్తించడం జరుగుతుందని చెప్పారు.

అధ్యాపక పోస్టుల పునరుద్ధరణ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ఈ నెల 7వ తేదీన కలెక్టర్ వారి కార్యాలయంలో నిర్వహించు కౌన్సిలింగ్ కు హాజరుకావాలని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## జివియంసి రెండవ వార్డ్ లో రోడ్డు మరియు కాలువ సమస్య పరిష్కారం



భీమునిపట్నం : జివియంసి 2వ వార్డు నమ్మివాని పేట లో రోడ్లు, కాలువలు లేక స్థానిక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారు. కొద్ది రోజుల క్రితం జీవి ఎంసి రెండవ వార్డు అభ్యర్థిని శిల్లా సరళ రాణి, కరుణాకర్ రెడ్డి కి తెలియజే సారు. వెంటనే ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ దృష్టి కి తీసు కొని వెళ్ళారు ఆయన వెంటనే స్పందించి 12 లక్షల రూపాయలు మంజూరు చేశారు. శుక్రవారం కాలువ కు సంబదించిన పనులను వార్డు అధ్యక్షుడు కొయ్య రాంబాబు ఆధ్వర్యంలో సరళ ాణి కరుణాకర్ రెడ్డి ప్రారంభించారు. అవంతి శ్రీనివాస్ చొరవతో ఈ సమస్య శాశ్వత పరిష్కారం చేసినందుకు స్థానిక ప్రజలందరూ మంత్రి వర్యులు అవంతి శ్రీనివాస్ కి అలాగే 2వ వార్డు అభ్యర్థిని శిల్లా సరళ రాణి కరుణాకర్ రెడ్డి లకి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చిల్ల భాస్కర్ రెడ్డి , చిప్పాడ వెంకటేష్, సీరపు శ్రీరాములు, జగన్నాథ యల్లాజి, తెడ్లాపు అప్పలరాజు, చెట్ల ఎల్లయ్య రెడ్డి, వార్డు సెక్రె టరీలు, వార్డు వాలెంటీర్స్ తదితర నాయుకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు .

## శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభం



భీమునిపట్నం : భీమిలి ,తగరపువలస రోడ్ నందు ఉన్న శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రతి శనివారం మధ్యాహ్నం నిర్వహిం చే అన్నదాన కార్యక్రమం గత ఆరు నెలలు గా ఆపివేసి ఈ శనివారం నుంచి పునః ప్రారంభించినట్లు ఆలయ ధర్మకర్తలు చెప్పారు. కరోన కారణముగా గత 6 నెలలుగా నిలిపివేసిన ఈ అన్నదాన కార్యక్రమం ఎప్పటివలెనే , కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేవాలయాల పునఃప్రారంభం మార్గదర్శకాలు అమలుచేసిన కారణముగా ఈ శనివారం నుండి ప్రతిశనివారం దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

కావున భక్తులందరూ స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించగలరని కోరారు.ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మకర్తలు కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల.శ్రీరామచంద్ర మూర్తి, ట్రస్టీ ఉసిరికల .తాతాజీ,ఆలయ అర్చకులు పురాణం శేషా చార్యులు, సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఫారెస్ట్ అధికారులు

గొలుగొండ : గొలుగొండ మండలం కరక గ్రామంలో వనం మనం కార్యక్రమంలో భాగంగా గ్రామస్థుల భాగస్వామ్యంతో శనివారం ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఫారెస్ట్ సెక్షన్ అధికారి సతీష్ మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటి అడవులను అభివృద్ధి చేయాలన్నారు. మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అడవులను కాపాడడం అందరి బాధ్యత అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలన్నారు.

## జగనన్న గోరుముద్ద కార్యక్రమంపై శిక్షణ

దేవరాపల్లి : పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంను సక్రమంగా అమలు చేయాలని మండల విద్యాశాఖాధికారి సి హెచ్. రవీంద్రబాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని అన్ని పాఠశాలల ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ లు, గ్రామ వి డి లకు జగనన్న గోరుముద్ద పై శిక్షణ జరిగింది. ఈ సందర్భంగా ఎం ఈ ఒ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణంలో మంచి భోజనం రుచిగా వండి పెట్టాలన్నారు. ప్రతి రోజు ఐ ఎం ఎం ఎస్ యాప్ లో అంశాలను తెలుసుకోవాలన్నారు. ఈ యాప్ ను ఏ విధంగా వినియోగించాలని శిక్షణలో వివరించారు. రిసోర్స్ పర్సన్లుగా సాయి ప్రసాదు, శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## 2వ పట్టణ పోలీస్ సిబ్బందికి మాస్కలు, ఫేస్ షీల్డ్స్,పీ.పీ.ఈ కిట్లు, శానిటైజర్స్ పంపిణీ




విశాఖపట్నం : ఆశ్రయ,హిమ హ్యూమని టేరియన్ అసోసియేషన్ సంయుక్తంగా శనివారం మహారాణి పేట, 2వ పట్టణ పోలీస్ సిబ్బందికి మాస్కలు,ఫేస్ షీల్డ్స్,పీ.పీ.ఈ కిట్లు,శానిటైజర్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కేజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి.సుధాకర్ హాజరై కోవిడ్ కిట్లను పోలీస్ సిబ్బందికీ తన చేతులు మీదగా అంద జేశారు.దగ్గినప్పుడు,తుమ్మినప్పుడు చేతిలో రుమాలు అడ్డుగా పెట్టుకోవాలని,మాస్కులు ధరించి ఎప్పటికప్పుడు చేతులు శు భ్రంగా కడుక్కోవడం ద్వారా కరోన సోకకుండా చూసు కోవచ్చున్నారు. కరోన నియంత్రణకు శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు అవగాహన కలిగించవచ్చని డాక్టర్ పి.వి.సుధాకర్ సూచించారు.హిమ హ్యూమనిటేరియన్ ఫౌండర్ టి.వి.డి.దాస్ మాట్లాడుతూ...కోవిడ్ నేపథ్యంలో పోలీసులు సేవలు ఎనలేనిదని కొనియాడారు.త్వరలో ఆశ్రయ ఆర్గనైజేషన్ తో కలిసి ప్లాస్మా థేరఫీ మీద రెండు తెలుగు రాష్ట్రాలలో అవగాహన కార్ ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు.త్వరలో అన్ని పోలీస్ స్టేషన్లకు కోవిడ్ కిట్లు అందజేస్తామని పేర్కొన్నారు.ఆశ్రయ అధ్యక్షురాలు ఇందు అయ్యగారి మాట్లాడుతూ...కోవిడ్ నేపథ్యంలో పోలీసులు తమ ప్రాణాలను ఫణింగా పెట్టి పోరాడరాని కొనియాడారు.ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ కె.సత్య వరప్రసాద్,డాక్టర్ గోపిచంద్,ఏ.వి.రామకృష్ణ,యం.ఎన్.కుమారి,మహారాణిపేట పోలీస్ స్టేషన్ సిఐ కె.సోమశేఖర్, ఎస్సైలు పి.రమేష్, ఏ.సత్యనారాయణ,ఆర్.హెచ్.యన్.వి.కుమార్,2వ పట్టణ ఎస్సైలు సల్మాన్ బైగ్,ఎస్.నర్సింగరాజు,ఏ. మన్మధరావు,క్రైమ్ ఎస్సై యన్.వి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

### వాజ్‌పేయ్ స్వప్నాన్ని సహకారం చేశాం

పేరు మారుస్తూ కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. టన్నెల్ నిర్మాణంలో పాలుపంచుకున్న ప్రధాన సంస్థ అఫ్‌కోన్స్ (ఏఎఫ్‌సీఓఎన్ఎస్) మేనేజింగ్ డైరెక్టర్ పరమశివన్ మాట్లాడుతూ.. జాతీయ భద్రతా కోణం దృష్ట్యా, అంతర్జాతీయంగానూ ఈ టన్నెల్ చాలా ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. అతి ఎత్తైన ప్రాంతంలో నిర్మించిన ప్రపంచంలోనే అతి పొడవైనదిగా దీనికి గుర్తింపు ఉందని ఆయన పేర్కొన్నారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్, చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఎం.ఎం. నారావనే తదితరులు ప్రధాని వెంట ఉన్నారు.

## రుణగ్రహీతలకు కేంద్రం భారీ ఊరట!

కోట్ల వరకు ఉన్న రుణాలపై ఈ ఆరు నెలల కాలంలో విధించే వడ్డీపై వడ్డీ వదులుకునేందుకు సిద్ధమని స్పష్టం చేసింది. ఎంఎస్ఎంఈ, వ్యక్తిగత, గృహ, విద్య, వాహన, వినియోగ వస్తువులపై తీసుకున్న రుణాలతో పాటు క్రెడిట్ కార్డు బకాయిలకు ఈ మాఫీ వర్తిస్తుందని పేర్కొంది. అన్ని రకాల రుణాలపై వడ్డీ చెల్లిస్తే కేంద్రంపై రూ.ఆరు లక్షల కోట్ల భారం పడే అవకాశం ఉందని తెలిపింది. ఇది అటు బ్యాంకులు, ఇటు ప్రభుత్వానికి తలకు మించిన భారం అవుతుందని.. బ్యాంకుల మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో కొన్ని రకాల రుణాలు.. అదీ రూ.రెండు కోట్ల వరకు ఉన్న వాటిపై మాత్రమే వడ్డీపై వడ్డీ మాఫీ చేస్తున్నట్లు స్పష్టం చేసింది. మారటోరియం కాలంలో వాయిదాలు చెల్లించిన వారికి కూడా ఈ ప్రయోజనాన్ని అందిస్తామని చెప్పింది. ఈ మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు నిధుల కేటాయింపు కోసం పార్లమెంటు అనుమతి తీసుకుంటామని పేర్కొంది.

బ్యాంకు రుణాలపై మారటోరియం కాలంలో విధించే వడ్డీపై వడ్డీ మాఫీ చేయడం సాధ్యం కాదని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా భారత ప్రభుత్వం గతంలో సుప్రీంకోర్టుకు విన్నవించాయి. అయితే, మాజీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రాజీవ్ మెహ్రిషీ నేతృత్వంలో ఏర్పాటైన కమిటీ సిఫార్సుల నేపథ్యంలో సర్కార్ తన వైఖరిని మార్చుకుంది. వివిధ రంగాలపై కరోనా వైరస్, లాక్‌డౌన్ ప్రభావంపై ఈ కమిటీ అధ్యయనం చేసింది. కరోనాతో ఆదాయాలు తగ్గిన వారికి ఉపశమనం కల్గించేందుకు ఆర్బీఐ మారటోరియం వసతి కల్పించిన విషయం తెలిసిందే. అయితే ఆ వ్యవధిలో రుణాలపై వడ్డీ వసూలు చేయడం, ఆ వడ్డీపై వడ్డీ విధించడం వల్ల లాభమేమీ ఉండదని పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మారటోరియం వల్ల రుణాలు చెల్లించే కాలపరిమితి మాత్రమే పెరుగుతుందని, వడ్డీ మాత్రం చెల్లించాల్సిందేనని గతంలో ఆర్బీఐ స్పష్టం చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వైఖరి కూడా తెలపాలని గతంలో పలుసార్లు సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆర్బీఐతో చర్చించి రుణగ్రహీతలకు మారటోరియం ప్రయోజనాలు అందేలా చూడాలని స్పష్టం చేసింది. ఆ దిశగా తీసుకునే చర్యలపై అఫిడవిట్ దాఖలు చేయాలంది. ఈ మేరకు కేంద్రం తాజాగా తమ అభిప్రాయాల్ని కోర్టు ముందుంచింది. దీనిపై సోమవారం విచారణ జరగనుంది.

### కోవిడ్ షీల్డ్ వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్ ప్రారంభం

ట్రయల్స్ చేస్తున్నామని వెల్లడించారు.

కరోనా సోకిందనడానికి ఈ లక్షణాలే ఆధారం 'నిన్నటి నుంచి క్లినికల్ ట్రయల్స్ వలంటీర్ల ఎంపిక ప్రారంభించాం. మొదట 10 మంది ఇప్పటి వరకు రిజిస్టర్ చేసుకున్నారు. ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకుండ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉన్నవారు. 18 ఏళ్ళు పైబడిన వాళ్ళు కోవ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్స్‌లో పాల్గొనవచ్చు. సోమవారం నుంచి తొలి వ్యాక్సిన్ క్లినికల్ ట్రయల్స్‌కు సిద్ధం అవుతున్నాం. మొత్తం అయిదు దశల్లో క్లినికల్ ట్రయల్స్ వ్యాక్షిన్ ఇచ్చి, వారి రక్త నమూనాలు నమోదు చేస్తాం. ఆరు నెలలు పాటు ఎంపికైన 100మందిలో 75 మందికి వ్యాక్సిన్ ఇస్తాము. ఆ తర్వాత సీరం ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియాకు శాంపిల్స్ అన్ని పంపిస్తాము'. అని డాక్టర్ సుధాకర్ తెలిపారు.

## శౌర్య అణు క్షిపణి పరీక్ష విజయవంతం

ఉన్న లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం ఉన్నదని డీఆర్‌డీవో వెల్లడించింది. శౌర్య క్షిపణితో ప్రస్తుతం ఉన్న క్షిపణి వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని అధికారులు తెలిపారు. ఈ క్షిపని చాలా తేలికైనదని, దీన్ని సులువుగా పరీక్షంచవచ్చని చెప్పారు.

బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్షిపణిని డీఆర్‌డీవో బుధవారం విజయవంతంగా పరీక్షించింది. ఒడిశాలోని చాందీపూర్ రేంజ్ నుంచి ఈ ప్రయోగం నిర్వహించారు. ఈ క్షిపణి 400 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను విజయవంతంగా ఛేధించగల సామర్థ్యం కలిగి ఉన్నది. డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీవో) చేపట్టిన పీజే-10 ప్రాజెక్టు కింద ఈ పరీక్ష చేపట్టారు. దేశీయంగా రూపొందిందిన బూస్టర్‌తో ఈ బ్రహ్మోస్ క్షిపణిని లాంచ్ చేశారు.

## సీఎం జగన్ మామ ఈసీ గంగిరెడ్డి మృతి

కాక.. ఆయన ఒక మంచి నాయకుడిగా గుర్తింపు పొందారని ఈ సందర్భంగా ఆయన సేవలను విజయసాయి రెడ్డి గుర్తుచేసుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తన ట్విటర్ ఖాతాలో.. 'ప్రజాసేవకు ఈసీ గంగిరెడ్డిగారు ఒక చిరునామా. ఆయన మరణం బాధాకరం. పేదలకు విశేషంగా వైద్యసేవలు అందించారాయన. ఎన్నో కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు. పులివెందుల ప్రాంతం అభివృద్ధిలో ఆయనకు సుస్థిరస్థానం ఉంది. ఆయనకు నా ఘన నివాళి' అంటూ ట్వీట్ చేశారు.

**ఈసీ గంగిరెడ్డికి సీఎం జగన్ నివాళి**

డాక్టర్ ఈసీ గంగిరెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. కడప విమానాశ్రయానికి చేరుకున్న సీఎం జగన్.. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా పులివెందులకు చేరుకున్నారు. మధ్యాహ్నం జరగనున్న తన మామ ఈసీ గంగిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. ఈసీ గంగిరెడ్డి పార్థివ దేహానికి డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మంత్రులు ఆదిమూలం సురేష్, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్యేలు భూమన, శ్రీకాంత్‌రెడ్డి, తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ మంత్రి రామసుబ్బారెడ్డి, డీసీ గోవిందరెడ్డి, గౌతమ్‌రెడ్డి నివాళర్పించారు. (చదవండి: సీఎం జగన్ మామ ఈసీ గంగిరెడ్డి మృతి)

ఈసీ గంగిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. కాగా.. గంగిరెడ్డి సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి తండ్రి. ఆయన పులివెందులలో ప్రముఖ వైద్యులు. ఈయనకు పేదల డాక్టర్‌గా మంచి గుర్తింపు ఉంది. 2001-2005లో పులివెందుల ఎంపీపీగా కూడా పనిచేశారు. 2003లో రైతులకు రబీ విత్తనాల కోసం పులివెందుల నుంచి కడప కలెక్టరేట్ వరకూ ఈసీ గంగిరెడ్డి పాదయాత్ర చేశారు.

**ప్రజాసేవకు చిరునామా..**

ప్రజాసేవకు డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఒక చిరునామా అని.. ఆయన మరణం బాధాకరమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. పేదలకు విశేషంగా వైద్యసేవలు అందించారని, ఎన్నో కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారన్నారు. పులివెందుల ప్రాంతం అభివృద్ధిలో ఈసీ గంగిరెడ్డికి సుస్థిర స్థానం ఉందని ట్వీట్ చేశారు. డాక్టర్ ఈసీ గంగిరెడ్డికి ఆయన ఘన నివాళులు అర్పించారు.

# సచివాలయ సిబ్బందికి కరతాళ ధ్వనులతో అభినందనలు



శ్రీకాకుళం : రాష్ట్ర ముఖ్య మంత్రి వై.యస్.ఆర్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వార్డు, గ్రామ సచివాలయ సిబ్బంది సేవలకు కరతాళ ధ్వనులతో అభిందించే కార్యక్రమం శ్రీకాకుళం జిల్లాలో పెద్ద ఎత్తున జరిగింది. సచివాలయ వ్యవస్థను రాష్ట్రంలో ఏర్పాటు చేసి గాంధీ మహాత్ముని జయంతి నాటికి ఏడాది కాలం పూర్తి కావడం, గ్రామ స్వరాజ్యానికి నాంది కావడం జరిగింది. ప్రభుత్వ సేవలు ప్రజల చెంతకు చేరడంలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సేవలు నిరుపమాణం. ఈ సందర్భంగా జిల్లాలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ధర్మాన క్రిష్ణదాస్, రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు, జిల్లా కలెక్టర్ జె నివాస్, వార్డు, గ్రామ సచివాలయ విభాగం జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు, ఇతర ప్రజాప్రతి నిధులు, జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొని కరతాళ ధ్వనులతో అభిందనలు తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు దుశ్శాలువలతో సత్కరించారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ పోలాకి మండలం మబుగాంలో పాల్గొనగా, రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం ఆమదాలవలసలోనూ, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు దంపతులు కాశీబుగ్గలోనూ, జిల్లా కలెక్టర్ జె నివాస్ కంపోస్టు కాలనీలోను, వార్డు, గ్రామ సచివాలయ విభాగం జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు తన నివాసంతోపాటు రాగోలు సచివాలయంలోనూ పాల్గొని అభిందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి, సభాపతి, పశుసంవర్ధక శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను కొనియాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావడంలో సిబ్బంది సఫలీకృతులయ్యారని పేర్కొన్నారు. కరోనా వైరస్ వ్యాప్తి నివారణ వంటి కష్టకాలంలో సైతం ప్రాణాలను అడ్డంగా పెట్టి పోరాటం సలిపారని చెప్పారు. ప్రజలకు రానున్న రోజుల్లో మరిన్ని మంచి సేవలు అందించి మన్ననలు పొందాలని, వృత్తిలో సంతృప్తి సాధించాలని సూచించారు. మానవ సేవే మాధవ సేవ అనే నినాదం గుర్తెరిగి స్ఫూర్తిదాయకంగా ఉండాలని, ప్రజల కష్టాలకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమీషనర్ పి.నల్లనయ్య, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరక్టర్ బి.నగేష్, జిల్లా అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.




## ఇమ్మా నుఎల్ చారిటబుల్ సొసైటి . ద్వారా నిత్యావ సర సరుకులు పంపిణీ

భీమునిపట్నం : స్థానిక చిన్నబజర్ లో ఉన్న ఇమ్మా నుఎల్ చారిటబుల్ సొసైటి యాజమాన్యం తోటవీది, మేదరవీది, అప్పికొండవీది, కుమ్మరిపాలెం, లో గల పేద పిల్లలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశా రు. సొసైటి అధ్యక్షుడు పి. జార్జ్ సూర్య కుమార్ మాట్లాడుతూ మా సొసైటీ లో ఉన్న150 మంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను 20 సంవత్సరాలుగా అందించడం తోపాటు వారిని అన్నింటా ప్రోత్సహిస్తుందని తెలిపారు.

## బెహరా మనోవికాస కేంద్రానికి ఫిజికల్ ఫిట్ నెస్ పరికరాలు

శ్రీకాకుళం : శ్రీకాకుళంలోగల బెహరా మనోవికాస కేంద్రానికి రెండు ఫిజికల్ ఫిట్ నెస్ పరికరాలను భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్.బి.ఐ) విశాఖపట్నం మాడ్యూల్ డిప్యూటి జనరల్ మేనేజర్ (డిజిఎం) కె.రంగనాథ్ అందించారు. శని వారం జిల్లా పర్యనకు విచ్చేసిన రంగనాథ్ మనోవికాస కేంద్రానికి లక్ష రూపాయల విలువ చేసే పరికరాలను అందించారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి క్రింద వీటిని అందిస్తున్నట్లు రంగనాథ చెప్పారు.

## రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ సిల్వర్ జూబ్లీ దినోత్సవం సందర్భంగా
# రోటరీ ఇ-లెర్నింగ్ సెంటర్ ప్రారంభం




విశాఖపట్నం : రోటరీ క్లబ్ విశాఖ పోర్ట్ సిటీ సిల్వర్ జూబ్లీ దినోత్సవాన్ని శనివారం సాగర్ నగర్ లోని ముసలయ్య పాలెం వద్ద రోటరీ ఇ-లెర్నింగ్ సెంటర్ ప్రారంభించడం జరిగింది. ఇ-లెర్నింగ్ సెంటర్‌లో నిరంతర పవర్ సప్లై (యుపిఎస్), వెబ్‌క్యామ్స్, ఇంటర్నెట్ సదుపాయము (డాంగిల్)తో పాటు 3 కంప్యూటర్లు, 42 "స్మార్ట్ టివి మరియు పూర్తి క్లాస్ రూమ్ ఫర్నిచర్ ఉన్నాయి, మొత్తం రూ .1.5 లక్షలు ఖర్చు అవుతుందని సిల్వర్ జూబ్లీ ప్రెసిడెంట్ రోటేరియన్ కెప్టెన్ ఆర్ ఎస్ కాళీ ప్రసాద్ తెలిపారు. ఇది కమ్యూనిటీ ఇ-అక్షరాస్యులుగా మారడానికి సహాయ పడుతుంది. మరియు విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకు కూడా హాజరుకావచ్చు. వైద్యులు మరియు కెరీర్ మార్గదర్శక నిపుణులు కూడా ప్రతి నెల ఆన్‌లైన్ ద్వారా ఈ సంఘానికి కావలసిన విద్య, ఆరోగ్యానికి సంభందించిన విషయాలను పరిష్కరిస్తారు.ఈ కార్యక్రమంలో రోటారియన్లు విఠల్ ప్రసాద్, రాంబాబు, శశి జైస్వాల్, డాక్టర్ శ్రీధర్, టి. రామకృష్ణ, ఎస్. రఘురామ్ మరియు కమిటీ సభ్యులు కోన రాజేష్, పి.వెంకట రమణ, పి. గోపి మరియు కె. గోపి పాల్గొన్నారు.

# జూనియర్ ట్రైనీలను ఆందోళనకు గురిచెయ్యొద్దు



గాజువాక: విశాఖ స్టీల్ ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్న జూనియర్ ట్రైనీస్ కి 2 సం. ట్రైనింగ్ తర్వాత రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు అంటూ సర్క్యూలర్ పేరుతో భయాందోళనకు గురిచేస్తే చూస్తూ ఊరుకునేది లేదని ఇంటక్ జనరల్ సెక్రటరీ మంత్రి రాజశేఖర్ అన్నారు. శనివారం ఉక్కు ఇ. డి. (వర్క్స్) విద్యాసాగర్ గారిని ఇంటక్ ప్రతినిధులు మంత్రి రాజశేఖర్, గంధం వెంకట్రావు ల ఆధ్వర్యంలో సభ్యులు అందరూ కలిసి, ట్రైనీ లకు రాత పరీక్ష, ఇంటర్వ్యూ అంటూ యాజమాన్యం ఇచ్చిన సర్క్యూలర్ ను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి రాజశేఖర్ గారు మాట్లాడుతూ.. సీనియర్ కార్మికులతో సమానంగా కర్మాగారంలో ట్రైనీస్ కూడా పనిచేస్తూ, ఉత్పత్తి చేయడంలో కష్టపడి పనిచేస్తున్నారని, అటువంటి వారిని అభినందించి, ప్రోత్సాహించక పోయి, వారికి ఈ విధమైన సర్క్యూలర్ పేరుతో వేధింపులు గురిచేయడం అన్యాయ మన్నారు. యూనియన్ అధ్యక్షుడు గంధం వెంకటరావు మాట్లాడుతూ గతంలో 18 నెలలు ఉన్న ట్రైనింగ్ కాస్త 24 నెలలు చేసారని, ఇప్పుడు ఈ సర్క్యూలర్ సాకుతో 36 నెలలు చేయాలని చూడటం దారుణమన్నారు. ఎంతో కష్టపడి చదువుకొని, ఎన్నో ఆర్థిక ఇబ్బందులు పడి వచ్చిన ట్రైని కార్మికులకు, ఇటువంటి సర్క్యూలర్ తో వేదనకు గురిచేయడం తగదన్నారు. వెంటనే యాజమాన్యం స్పందించి ట్రైనీస్ కు గొడ్డలి పెట్టులాంటి ఉ సర్క్యూలర్ ని వెనక్కి తీసుకోవాలని ఇంటక్ యూనియన్ తరపున హెచ్చరించరిస్తున్నట్లు తెలిపారు.

# చిట్టివలస జ్యూట్ మిల్ ఐక్యకార్యాచరణ కమిటీ సమావేశం



భీమునిపట్నం : చిట్టివలస జ్యూట్ మిల్ ఐక్యకార్యాచరణ కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో కాకర్లపూడి వరహలరాజు మాట్లాడుతూ సీఐటీయూ మాటలు కార్మికులు పట్టించుకోకుండా అప్పిలికేషన్లు తీసుకోవడం చూసి అయిన సీఐటీయూ సిగ్గుపడాలి అన్నారు.అలాగే త్వరలో లాజిస్టిక్ ఫ్యాక్టరీ నిర్మిస్తే బదిలీ,న్యూ బదిలీ,అప్రెంటిస్, కార్మికులు కి ఉపాధి దొరుకుతుందని దానికి ఐక్యకార్యాచరణ కమిటీ కృషి చేస్తోంది అని వరహలరాజు అన్నారు. దల్లి అప్పలరెడ్డి, కొండపు ఈశ్వరరావు, సాడి అచ్చరావు, మాట్లాడుతూ సీఐటీయూ కి తగిన బుద్ధి కార్మికులే చెపుతారు అన్నారు..వీళ్ళు మీటింగ్లు కి జ్యూట్ కార్మికులు కరువయ్యారనీ.అందుకే బయట పని చేసే కార్మిక సోదరులకు కల్లు బొల్లి కబుర్లు చెప్పి తీసుకొచ్చీ పరిస్థితి సీఐటీయూ ది అన్నారు..కార్మికులు ఎవ్వరూ సీఐటీయూ సమావేశంలకు రారు అన్నారు.

ఈ కార్యక్రమంలో చిల్ల వెంకట రమణ,జీరు వెంకటరెడ్డి, మునకాల ఆదినారాయణ, చిల్ల గణేష్‌రెడ్డి, అల్లు బాబూరావు, చిల్ల అప్పలసూరి రెడ్డి, మద్దిల దేవుళ్ళు, నరవ రామారావు, కార్మికులు పాల్గొన్నారు.

# సచివాలయ, వాలంటీర్లకు ఎంపీ మాధవి చప్పట్లతో సంఘీభావం



కొయ్యూరు : గాంధీజి కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లు వ్యవస్థ ఏర్పడి నేటికి సరిగ్గా ఏడాది పూర్తి చేసుకొని విజయవంతంగా రెండో ఏడాదిలో అడుగుపెట్టిన సందర్భంగా సంఘీభావంగా శుక్రవారం రాత్రి అరకు ఎంపి గొడ్డేటి మాధవి చప్పట్లు కొట్టి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో కులం, మత పార్టీలకతీతంగా సీఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా ప్రతీ సంక్షేమ కార్యక్రమం నేరుగా ప్రజల చెంతకే చేరేలా సచి వాలయ వ్యవస్థ, వాలంటీర్లు అద్భుత పనితీరు కనబరిచిందన్నారు. ఇదే విధంగా రానున్న రోజుల్లో మరిన్ని మైలు రాయిలను గ్రామ సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపితో పాటు ఆమె భర్త శివప్రసాద్, వైయస్సార్ సిపి యువ నాయకులు గొడ్డేటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 2వవార్డులో గ్రామ సభ

భీమునిపట్నం: జీవిఎంసీ భీమిలి జోన్ 2వ వార్డు నమ్మివాని పేట లో శిల్లా సరళా రాణి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కారం మరియు వార్డు అభివృద్ధి సంబంధిత విషయాలు చర్చించుకొనుట పై గ్రామ సభ జి.సూరిబాబు, కొయ్య రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో...

సీనియర్ నాయకులు చిల్ల భాస్కర్ రెడ్డి, చిప్పాడ వెంకటేష్, యువజన అధ్యక్షులు బింగీ హరి కిరణ్ రెడ్డి, చిల్ల సూర్యనారాయణ, జగన్నాథ యల్లాజి, సిఓ శ్రీదేవి, సీరాపు శ్రీరాములు, కంచుబోయిన వెంకట్రావు, నంధిక రమణ , చెట్ల ఎల్లయ్య రెడ్డి, మునకాల అధినారాయన, గణేష్ రెడ్డి నాయకులు, వార్డు వాలెంటీర్స్ పాల్గొన్నారు.

## జివిఎంసి భీమిలి జోన్ 3వ వార్డ్‌లో
# త్రాగునీటి సమస్య పరిష్కారం



భీమునిపట్నం : జివిఎంసి భీమిలి జోన్ 3 వ వా ర్డ్ గొల్లలపాలెం , కాళ్ల వీధి, లో త్రాగు నీటి సమస్య ఎక్కువగా ఉండడంతో వైయస్సార్సీపి కార్పొరేటర్ అభ్యర్థి ని . మైలపల్లి. భారతి షణ్ము ఖరావు , మంత్రి . ముత్తం శెట్టి శ్రీనివాస్ రావు దృష్టి కి తీసుకువెళ్లారు.ఆయన వెంటనే స్పందించి ఏ ప్రాతంలో మంచినీటి సమస్య ఉండ కూడదని వెంటనే గొల్లలపాలెం కాళ్ల వీధి,ప్రాంతాలకు బోరులు మంజూరు చేశారు. వాటిని శుక్రవారం మైలపల్లి. భారతీ షణ్ముఖ రావు బోర్లను ప్రారంభించారు.

తాగునీటి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపించిన మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస్ రావు కి స్థానిక వైస్సార్ సీపీ కార్పొరేట్ ర్ అభ్యర్థి ని మైలపల్లి భారతీ షణ్ము ఖ రావు కి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి షణ్ము ఖరావు, కొండ్రు. రామ సూరప్పడు, అర్ ప్రభాకర్ నాయుడు, అచ్చి బాబు, న్యాయవాది వెంకటేష్, కొండ్రు వెంకట లక్ష్మి, డొ ప్పా.శ్రీను, వియప్పు.కనకరాజు స్థానిక ప్రజలు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రారంభించి ఏడాది సందర్భంగా
# సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే అధీప్‌కు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపిన సిఇసి సభ్యులు పైలా



పరవాడ : నవ్యాంధ్రప్రదేశ్ లో గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రారంభించి నేటికి ఏడాది పూర్తయిన సందర్భంగా నవ్యాంధ్రప్రదేశ్ నవ యువ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు మరియు స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కు పరవాడ మాజీ శాసనసభ్యులు తనయుడు ప్రస్తుత వైకాపా సెంట్రల్ కమిటి సభ్యులు పైలా శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శుక్రవారము విజయభాను ప్రతినిధి తో సి సి సభ్యులు పైలా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి అందించాలని, ప్రతి పేదవాడి మోహంలో చిరునవ్వు చూడాలనే ఏకైక లక్ష్యంతో ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయ,వాలంటరీ వ్యవస్థ ద్వారా 4 లక్షల ఉద్యోగాలను కల్పించిన విజనరీ సియమ్ వైయస్ జగన్ అని పైలా కొనియాడారు. సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు ప్రభుత్వానికి,ప్రజలకు మద్య వారధిలా పనిచేస్తూ ఎటువంటి అవినీతికి తావులేకుండా ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల వద్దకే తీసుకుని వెళ్లే భృహత్తర వ్యవస్థను ఈ రాష్ట్ర ప్రజలకు జగన్ అందించారని ఈ సందర్భంగా పైలా అన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా 543 రకాల సేవలు అందుతున్నాయని ప్రజలందరు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సాక్ష్యాత్తు దేశ ప్రధాని నరేంద్రమోడీ సైతం సచివాలయ వ్యవస్థ పనితీరుని అభినందించారని,ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి,వాలంటీర్లకు అభినందనలు తెలుపుతూ అవినీతి రహిత పరిపాలన అందించేందుకు ఇంతటి గొప్ప వ్యవస్థకు రూపకల్పన చేసిన సియమ్ జగన్ కుమరియు ఎమ్మెల్యే అదీప్ రాజ్ కు సీఈసి సభ్యులు పైలా శ్రీనివాసరావుప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

# వైఎస్ఆర్ సంపూర్ణ పోషణను సద్వినియోగం చేసుకోవాలి



అచ్యుతాపురం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ సరుకులను సద్వినియోగం చేసు కోవాలని వైసిపి నాయకులు, మాజీ సర్పంచ్ చిన్ని శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండలంలో ఉప్పవరం అంగన్వాడీ కేంద్రంలో ఆయన చేతులు మీదుగా గర్భిణీలకు, బాలిం తలకు గుడ్లు, పాలు, బియ్యం, పిండి, నూనె, వేరుశనగ అచ్చులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్ని సత్యారావు, కొలగాని శేష, పందుల శ్రీను, చిన్ని రమణ, పల్లి శ్రీను, ధనుంజయరావు, సన్యాశిరావు పాల్గొన్నారు.

## అసత్య అరోపణలు
# బురద జల్లే పనులు మానుకోవాలి
### - దామా సుబ్బారావు



గాజువాక: ప్రజాసేవలో రాజకీయంగా ఎదుగుదల చూసి ఓర్వలేక తనపై తప్పుడు ప్రచారాలు పాల్పడుతున్నారని ఇది మంచిపద్ధతి కాదని వైకాపా నేత దామా సుబ్బారావు తెలిపారు. తనపై అవినీతి ఆరోపణలతో వైకాపా యం.పి. విజయసాయిరెడ్డికి చేసిన ఫిర్యాదుపై దామా స్పందిస్తూ..... తాను 1980 నాటి మాతృశ్రీగర్ హౌసింగ్ సొసైటీకి ఇప్పుడు నాకు ఎటువంటి సంబంధం లేదని, అయితే పనిగట్టుకొని కొందమని తనపై బురదజల్లడం హాస్యస్పదంగా ఉందని అన్నారు. తనపై అధిస్థానానికి ఫిర్యాదు చేసిన బాధితులు జీవీయంసీ అధికారులు చూసుకోవాలని అది జీవీయంసీ అధికారులకు సంబంధించిన వ్యవహారమని అన్నారు. అభివృద్ధిలో అందరికంటే ముందుండి వార్డును అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్న నాపై ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, తనకు ఎటువంటి సంబందంలేదని అన్నారు.

# దళితులపై దాడి చేసిన వారిపై చర్యలకు డిమాండ్


పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

నాతవరం : నాతవరం మండలంలోని మాధవనగరం గ్రామంలో శుక్రవారం జరిగిన దళితులపై దాడిని ఖండిస్తూ శనివారం దళిత ప్రగతి ఐక్య సంఘం, మాలమహనాడు, కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత దళిత కుటుంబాలను పరామర్శించి గ్రామంలో నిజానిర్ధారణ అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం నాతవరం పోలీస్‌స్టేషన్‌లో అగ్రకులస్థులపై పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టించారు.

దళితులకు డిహెచ్‌పిఎస్ నాయకులు అర్జున్, అప్పారావుమాస్టర్, దళిత సంఘాలు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రగతి ఐక్య సంఘం నాయకులు, సిపిఐ మండల కార్యదర్శి డొక్కా అజయ్‌బాబు, నాసా సామాజిక కార్యకర్త శ్రీను పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## స్వామీజీ బాటలో పీవీజీ

1903 అక్టోబర్ 3న కర్ణాటకలో జన్మించిన స్వామి రామానంద అసలు పేరు వెంకటేశ్ భావన్‌రావు ఖడ్గేకర్. ఆయన పుట్టింది కర్ణాటకలోనైనా, పెరిగింది, చదివింది మహారాష్ట్రలో. కానీ ఉద్యమ జీవితం గడిపింది తెలంగాణలో. గాంధీజీ సిద్ధాంతాలతో ప్రభావితుడైన రామానంద తీర్థ గాంధీజీ వలె సర్వసంగ పరిత్యాగియై 1932లో సన్యాసదీక్ష తీసుకొని 'స్వామీజీ' అయ్యారు. హైదరాబాద్ విమోచనోద్యమంలో అగ్రభూమిక వహించారు. 1938లో తొలిసారి 'వందేమాతరం'అని నినదించి, విద్యార్థి లోకాన్ని జాగృ తం చేసి, నిజాం రాజు పునాదులను కదిలించింది స్వామీజీయే! 1938లో స్టేట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించినది మొదలు 1948 సెప్టెంబర్ 18వ తేదీన నిజాం లొంగిపోయేంతవరకు, ఆయన పోరాటం నిరుపమానమైనది.

1946లో 'లా' ముగించుకొని హైదరాబాద్ విచ్చేసి బూర్గుల రామకృష్ణారావు గారి వద్ద జూనియర్‌గా చేరిన పీవీకి స్వామీజీ వ్యక్తిత్వం అమితంగా నచ్చింది. 1946లో గాంధీజీని హైదరాబాద్‌కు ఆహ్వానించి, సభలు నిర్వహించినప్పుడు తొలిసారిగా పీవీ ఆయనను సన్నిహితంగా చూశారు. పీవీ చురుకుదనం కూడా స్వామీజీని ఆకర్షించింది. స్వామీజీ అతివాది. బూర్గుల మితవాది. సర్దార్ జమలాపురం కేశవరావు, కోదాటి, ఎం.ఎస్.రాజలింగం ప్రభృతులతో పాటు పీవీ కూడా స్వామిజీ నాయకత్వాన్ని బలపరిచారు. స్వామీజీ ఆదేశం మేరకు సంస్థానం సరిహద్దుల్లో మహారాష్ట్రలోని చాందా శిబిరాన్ని కేవీ నరసింగరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పీవీకి రహస్యంగా ఆయుధాలు సేకరించేపని అప్పజెప్పారు. నిజాం పోలీసులు, రజాకార్ల నుంచి ఎలా ఆత్మరక్షణ చేసుకోవాలో పీవీ మారువేషంలో వెళ్లి శిక్షణ ఇచ్చేవారు.

పోలీసు చర్య తదుపరి, పీవీ రాజకీయాల్లోనే కొనసాగాలని కోరింది స్వామీజీయే! అలాగే 'కాకతీయ' వారపత్రిక స్థాపన, కవి ప్రేరణ కూడా స్వామీజీయే! 1928 ప్రాంతంలో 'ధ్యాన ప్రకాశ్' పత్రికకు విలేకరిగా పనిచేసిన స్వామీజీకి, ప్రజాసేవలో పత్రికల పాత్ర, బాధ్యత ఏమిటో తెలుసు. ప్రజాసమస్యలపై పోరాటంలో, పత్రికా నిర్వహణలో, సాహిత్య సృజనలోనే కాకుండా చాలా విషయాలలో స్వామి రామానందతీర్థుల వారిని పీవీ అనుసరించారు. భాషల పట్ల మమకారం, నిష్కామకర్మయోగము, సంస్కరణల పట్ల తపన, గాంధీ సిద్ధాంతం వంటి అంశాలలో స్వామీజీ, పీవీజీ బింబ ప్రతిబింబాల వంటివారు.

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించగానే 'భూ సంస్కరణల గురించి తొలిసారి ప్రస్తావించింది స్వామీజీయే! తెలంగాణలో విస్తృతంగా పర్యటించి, జాగీర్దారుల చేతుల్లోనే అధిక శాతం భూములుండటం వారికి వెట్టిచాకిరి చేస్తూ నిరుపేదలుండటం అతని మనసును కలచివేసింది. స్వామీజీ ఒత్తిడి వల్ల 1950లోనే జాగీర్దార్ వ్యవస్థ రద్దయింది. 'వాస్తవంగా భూమిని సేద్యం చేసే రైతుకు యాజమాన్యం హక్కును ఇవ్వాలి' అని మరో ఉద్యమాన్ని మొదలుపెట్టారు. దాంతో నాటి ముఖ్యమంత్రి బూర్గుల కలవరపడిపోయారు. 38 ఈ టెనజీ యాక్ట్ అమలుచేయడానికి తాత్సారం చేసి చివరికి, పదవీకాలం ముగిసేముందు సెప్టెంబర్ 1956లో కౌలుదారు చట్టం ప్రవేశపెట్టారు. బూర్గుల ఆంతర్యం ఎరిగిన స్వామీజీ, సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావేను తెలంగాణకు ఆహ్వానించారు. 1951ఏప్రిల్ 18న వినోబా భావే భూదానోద్యమం ప్రారంభించినప్పుడు పీవీ ఉత్సాహంగా పలు జిల్లాల్లో పాదయాత్రలు చేశారు. 1952లో స్వామీజీ గుల్బర్గా నుంచి, 1957లో ఔరంగాబాద్ నుంచి లోక్‌సభ సభ్యునిగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో గాంధేయ నిర్మాణ సంస్థల వ్యవహారాలను చూసే బాధ్యత పీవీకే అప్పజెప్పారు.

స్వామీజీ కన్నడ, మరాఠీ, హిందీ, తెలుగు, ఆంగ్లం, సంస్కృతం భాషలలో అనర్గళంగా మాట్లాడేవారు. పీవీ బహుభాషా పిపాసకు బహుశా బాటలు వేసింది స్వామీజీ గారేనేమో. ఆయన ఉపన్యాసం గురించి చెబుతూ 'ఒకసారి ఏదైనా ఆదేశమిస్తే ఎదురుతిరుగకుండా పనిచేసేవాళ్లము. వారిలో రాజకీయ ఆధ్యాత్మిక భక్తి మమ్మల్ని కట్టిపడేసేది' అని పీవీ పేర్కొన్నారు.

స్వామీజీ చరిత్ర సృష్టించారని, ఆయన వంటి వ్యక్తి మరొకరు ఉండబోరని, తన వంటివారికి, ఆయన ఒక వ్యక్తియే కాకుండా మహాసంస్థ, దీపస్తంభం అని పీవీజీ 1963లో స్వామి రామానంద తీర్థుల వారి షష్టిపూర్తి ఉత్సవ సంచికలో పేర్కొన్నారు. స్వామీజీ, అంతగా ప్రభావితం చేశారు కాబట్టే, పీవీ 1963 నుంచి ఏ మంత్రిత్వ శాఖ చేపట్టినా సంస్కరణల చట్టాన్ని ప్రవేశపెడుతూ అసెంబ్లీలో ప్రసంగించేటప్పుడు గాంధీ, స్వామీజీ, నెహ్రూ, వినోబాభావెల భావాలను ఉద్వేగంతో వెల్లడించేవారు.

# ఆక్రమణలు తొలగిస్తే కక్ష సాధింపులని బాబు మాట్లాడటం సిగ్గుచేటు

**మొదటి పేజీ తరువాయి**

కవరేజ్ ఇస్తూ.. విశాఖలో, రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందని ఓ వర్గం మీడియాలో రాద్ధాంతం చేస్తున్నారు.

చంద్రబాబు లా జగన్ ఎవరి కొంపలు కూల్చలేదు. చంద్రబాబు మాదిరిగా హత్యా రాజకీయాలు చేయలేదు. సొంత మామకు వెన్నుపోటు పొడిచి అధికారంలోకి రాలేదు. చంద్రబాబులా హైదరాబాద్ లో కూర్చుని ఇక్కడ కుట్రలు పన్నుతూ జూమ్ రాజకీయాలు చేయటంలేదు. ప్రభుత్వం మంచి పనులు చేస్తుంటే.. వాటిని ఏవిధంగానైనా డైవర్షన్ చేయాలనే దురుద్దేశంతో రోజుకో అంశాన్ని తెరమీదకు తెచ్చి మీ సొంత మీడియాలో రాద్ధాంతం చేయడం చూస్తుంటే.. ప్రతిపక్ష టీడీపీకి, చంద్రబాబుకు అసలు ప్రజలపట్ల కనీస బాధ్యత ఉందా..? అని ప్రశ్నిస్తున్నాం. గిరిజనులకు నిన్న 3 లక్షల ఎకరాలకు పైగా భూమి పంపిణీ చేస్తే.. చంద్రబాబు అనుకూల మీడియాలో అసలు చూపించనేలేదు. కానీ, సబ్బం హరికి సంబంధించిన పన్నెండు అడుగుల ఆక్రమణను కొట్టి వేస్తే.. విశాఖలో ఏదో భూకంపం వచ్చినట్లు చూపిస్తున్నారు.

నోటికొచ్చినట్లు మాట్లాడకుండా, వళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సబ్బం హరిని మంత్రి అవంతి హెచ్చరించారు. మీరు ఏమన్నా ఆకు రౌడీ, వీధి రౌడీ అనుకుంటున్నారా.

రాజకీయాల్లో ఉంటే.. సహేతుకమైన విమర్శలు చేయాలి. నోరు ఉందని అడ్డగోలుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోం. సబ్బం హరికి చెందిన ఒక్క ఆక్రమణను మాత్రమే కొట్టేయలేదే..?. విశాఖ నగరంలో మొత్తం 450 మందివి కొట్టేసినప్పుడు నోరు మెదపకుండా.. మీ దగ్గరకు వచ్చే సరికి రోడ్డు మీదకు వచ్చి పులివేషాలు వేస్తే చూస్తూ ఎవరూ ఊరుకోరు. ఈ ప్రభుత్వానికి ఎవరిమీదా, ఏ విధమైన కక్ష సాధింపులు లేవు. సబ్బం హరి మీద కూడా ఎటువంటి కక్ష లేదు. అంతెందుకు, ఇటీవల మా పార్టీ నాయకుడి మీద భూ ఆక్రమణల ఆరోపణలు వస్తే పార్టీ సస్పెండ్ చేసింది. ఇక్కడ పరిపాలన చేస్తుంది జగన్ మోహన్ రెడ్డి అని చంద్రబాబు నాయుడు కాదు, తన, మన అని తప్పులు చేసినా చూస్తూ ఊరుకోవడానికి. సబ్బం హరిని ఎప్పుడో ప్రజలు మరిచిపోయారు. ఆయన గురించి ఆలోచించాల్సిన అవసరంగానీ, అంత సమయంగానీ ముఖ్యమంత్రి జగన్ కిగానీ, ఈ ప్రభుత్వానికిగానీ లేదు.

ఎలాంటి విధ్వంసం చేయాల్సిన అవసరం ఈ ప్రభుత్వానికి లేదు. భూ ఆక్రమణలు ఏమైనా ఉంటే.. వాటిని తొలగించాలని అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్ ఆదేశాలు ఇచ్చారు. లా అందరికీ సమానమే. ఎవరూ అతీతం కాదు. రాజకీయ నాయకులు ఎక్కువ కాదు, సామాన్యులు తక్కువ కాదు. ఇంతకాలానికి తప్పులు సరి చేసే నాయకుడు జగన్ అధికారంలోకి వచ్చారు. వ్యక్తిగతంగా నష్టం జరిగితే.. కొంతమందికి బాధ కలగవచ్చు. అయినా ఎవరికీ మినహాయింపులు ఉండవు. నొప్పి తగిలితే బాధ కలగవచ్చు, కానీ సబ్బం హరి స్పందించిన తీరు జుగుప్సాకరంగా ఉంది. తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలే గట్టిగా బుద్ధి చెప్పారు. టీడీపీకి 23 సీట్లు ఇచ్చారు. ఇప్పుడు ఎంత మంది మిగులుతారో కూడా తెలియని పరిస్థితి ఆ పార్టీది. చంద్రబాబు అయినా మరొకరు అయినా.. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలి. జగన్ ఒక వ్యక్తి కాదు, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి. ఇప్పటికీ జగన్ . ప్రతిపక్ష నాయకుడిని చంద్రబాబు అని గౌరవించి మాట్లాడతారు. 50 శాతం ఓట్లు.. 151 సీట్లు సాధించిన ముఖ్యమంత్రి జగన్ ని ఏకవచనంతో మాట్లాడితే సహించం. ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్న చట్టం పని చట్టం చేసుకుంటూ పోతుంది. ఎగ్జిక్యూటివ్ రాజధాని విశాఖను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం. కబ్జాలు, అక్రమ నిర్మాణాలను నిర్దాక్షిణ్యంగా తొలగిస్తాం. తన, మన అన్న తేడా లేదు. ఎవరికైనా ఒకటే న్యాయం. మీడియా కూడా విచక్షణ చూపాలి. సబ్బం హరి ఆక్రమణ విషయంలో.. తప్పు జరిగిందా.. లేదా అన్నది కూడా చూడాలి. ఆయన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించారా లేదా.. అన్నది చూడాలి.

- ప్రక్షాళన ఎక్కడో చోట ప్రారంభం కావాలి. ఆక్రమణలు ముట్టుకుంటే కక్ష సాధింపని చంద్రబాబు, టీడీపీ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటు.

- కృష్ణా వరదలు వస్తుంటే.. కరకట్ట మీద ఉన్న చంద్రబాబు ఇల్లు మునిగిపోతుందని నోటీసులు ఇస్తే.. అది కూడా కక్ష సాధింపు అని హైదరాబాద్ లో కూర్చుని చంద్రబాబు అంటున్నాడు.

భూ ఆక్రమణలు, కబ్జాలకు సంబంధించి.. చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుని కొంతమంది కోర్టులకు వెళ్ళి స్టేలు తెచ్చుకుంటున్నారు. భూ కబ్జాదారులను, భూ ఆక్రమణదారులపై కఠినంగా వ్యవహరించాలని విశాఖ మున్సిపల్ కమిషనర్ ను కోరతాను. బలవంతుడు కబ్జాలు చేసుకుంటే పోతే.. చూస్తూ ఊరుకోవాలా.. ?

ఒకవైపు అభివృద్ధి వికేంద్రీకరణ-మరోవైపు సంక్షేమ రంగాల్లో ముందుకు దూసుకుపోతున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నారు. ఏడాదికాలంలోనే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 90 శాతంకుపైగా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ . కరోనాతో ప్రపంచం అంతా అతలాకుతలమైనా, ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నా.. ఆంధ్రప్రదేశ్ లో పేదవాడికి ఏ కష్టం రాకుండా జగన్ సంక్షేమ పథకాల ద్వారా నేరుగా వారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నారు.

**పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ..**

. సబ్బం హరి టీవీ చర్చల్లోగానీ, మీడియా సమావేశాల్లోగానీ ఆయన మాట్లాడే విధానం చూస్తే.. ఆయనేదో ప్రపంచ మేధావి అన్నట్లు బిల్డప్ ఇస్తూ మాట్లాడతాడు. అసలైన వ్యక్తిత్వం ఎప్పుడు బయటపడుతుంటే.. తప్పు చేసి అడ్డంగా దొరికిపోయినప్పుడు, ఆ తప్పు నుంచి బయటపడేందుకు బుకాయించేటప్పుడు కనిపిస్తుంది. ఇప్పుడు సబ్బం హరి మాటల్లో కనిపించింది. ముఖ్యమంత్రి జగన్, విజయసాయిరెడ్డి, కార్పొరేషన్ అధికారులపై ఆయన మాట్లాడిన మాటలు, భాష, అధికారులను మెడలు వంచేస్తామన్న మాటలు చౌకబారుగా ఉన్నాయి. మీరు జగన్ మోహన్ రెడ్డి గురించి మాట్లాడేటప్పుడు వళ్ళు, నోరు అదుపులో ఉంచుకోవాలి అని హెచ్చరిస్తున్నాం.

ఇప్పటికే టీడీపీని ప్రజలు శాశ్వతంగా క్వారంటైన్ కు పంపారు. ఓ ఆక్రమణని తొలగిస్తే.. దానిని అడ్డం పెట్టుకుని చంద్రబాబు, టీడీపీ నేతలు చేస్తున్న చౌకబారు విమర్శలు చూస్తుంటే.. వీళ్ళు ఇక మారరా.. అన్న అనుమానం కలుగుతుంది. చంద్రబాబు లా అడ్డదారిలో జగన్ రాజకీయాల్లోకి రాలేదు. స్ట్రెయిట్ గా సొంత పార్టీ పెట్టి ఈరోజు అధికారంలోకి వచ్చారు.

చట్టం ప్రజలందరికీ ఒకటే ఉంటుంది, తప్పితే సబ్బం హరికి ప్రత్యేకమైన చట్టం ఉండదు. విశాఖతోపాటు పెందుర్తిలో కూడా జీవీఎంసీ అధికారులను వెంటబెట్టుకుని 150 అక్రమ కట్టడాలను తొలగించాం. అధికార పార్టీకి సంబంధించిన నాయకుడు తప్పు చేసినా సస్పెండ్ చేసిన పార్టీ ఇది. కబ్జాలను అరికట్టి తీరుతాం.

సబ్బం హరి తాను ఆక్రమణకు పాల్పడినట్టు టీవీల సాక్షిగా ఈరోజు అంగీకరించాడు. మీకు 24 గంటల ముందు నోటీసు ఇచ్చినప్పుడు నిరాకరించారు కాబట్టే, అధికారులు చర్యలు తీసుకున్నారు. సబ్బం హరే కాదు.. ఎవరి మీదా ఈ ప్రభుత్వానికి కక్ష సాధింపులుగానీ, టార్గెట్ లుగానీ ఉండవు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

# కవి సమయం

## 'ప్రేమ'

సృష్టిలో తీయనిది ప్రేమోనోయ్
అనంతమైనది, అద్భుతమైనది ప్రేమ
ప్రపంచం అంతా ప్రేమమయం
సముద్రం నుండి అలలు
చంద్రుని నుండి వెన్నెల
సూర్యుని నుండి కిరణాలు
దైవం నుండి ప్రేమ దివ్యలీల
కర్మశ హృదయాన్ని మార్చే శక్తి
ప్రేమే సృష్టికి మూలం, జీవనాధారం
ప్రేమే ధర్మం, ప్రేమే భాష్యం
ప్రేమే కావ్యం, ప్రేమే సర్వశ్వం
ఎన్నటికీ మారనిది, త్యాగం కలిగి
ప్రతి ఫలాన్ని ఆశించనిది
నిత్యము, సత్యము, శాశ్వతము

...కవితా రచన
సి.ప్రతాప్

# పంచాంగం

| మాసం : అధిక ఆశ్వయుజ ; తిథి : తదియ పూర్తి; అశ్విని | ఆదివారం |
|---|---|
| ఉ.10.48; ఉ.వ.6.21ల 8.08; రా.వ.9.25ల 11.11 | 04-10-2020 |

**మేషం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు.

**వృషభం** : సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది.

**మిథునం** : తఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం** : నూతన వ్యాపారాలు చేయువారి వ్యవహారాలు అనుకూలించును. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందుతుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది.

**సింహం** : ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బిందువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు.

**కన్య** : హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పని వారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

**తుల** : ప్రయాణాల లోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

**వృశ్చికం** : కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరవుతాయి. మీరు అనుకున్న సాహసో పేతమైన నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అను కూలత


.**ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించు కోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషిం చటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది.

**మకరం** :వృత్తిపరమైన సమా వేశాలకు అనుకూలం. లక్ష్యసాధనకు మీరే చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సమకారం లభిస్తుంది.

**కుంభం** : రాజకీయ, సినీరంగ కళాకారులకు శుభప్రదం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూర ప్రయాణాలు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు. **మీనం** : శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియ మైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగ స్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారి స్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సా హపరుస్తాయి. ఏ విషయంలోనూ హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి..

# ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!

సంకీర్తన



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్టు వ్యాధి' సంక్రమించింది.


ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

## ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.



# పారిశుధ్య కార్మికులు పట్ల మానవత్వం చాటుకున్న గోపి

## బియ్యం, బట్టలు, స్వీట్స్ పంపిణీ



పరవాడ : పారిశుధ్య కార్మికులుకు బియ్యం పంపిణీ చేసీ నిరుపేదలు పట్లమానవత్వన్ని గొర్లివానిపాలెం గ్రామానికి చెందిన గొర్లి గోపి చాటుకున్నారు. పరవాడ మండలము గోర్లివానీపాలెం గ్రామంలో మనం - మన పరిశుభ్రత కార్యక్రమం మరియు గాంధీ జయంతి సందర్భంగా కరోనా కష్ట కాలంలో పని చేసిన పారిశుధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ వారికి వైసిపి నాయకులు గోర్లి గోపి గారు పది కేజీల బియ్యం బట్టలు స్వీట్స్ పళ్లు ఇచ్చి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గొర్లె ఎరికి నాయుడు, పైల రమణ బాబు చిప్పడ రామారావు, కె ప్రసాదు, రంగోలి నాయుడు సచివాలయ సిబ్బంది మరియు వాలెంటర్లు పాల్గొన్నారు.

# కొండిబ సచివాలయం పూర్తయిన రెండవ స్లాబ్ పనులు


## - కాంట్రాక్టర్ అజ్మీర ఆకాష్ నాయక్



అనంతగిరి : కొండిబ పంచాయతీ సచివాలయ భవన రెండో స్లాబు నిర్మాణ పనులు పూర్తయ్యాయని కాంట్రాక్ట్ అజ్మీరా ఆకాష్ నాయక్ తెలిపారు.మరియు పంచాయతీ రాజ్ జెఇ నాణ్యత గురించి ఎప్పటికప్పుడు తనిఖీ చేసి పనులు వేగవంతంగా జరగాలని తెలిపారని మండలంలో గల సచివాలయ భవనాలు అన్నిటికంటే కొండిబ సచివాలయ భవనం మొదటి స్థానం నాణ్యతగ నిలుస్తుందని మరియు ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సచివాలయ నిర్మాణాలు గిరిజన ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కాంట్రాక్టర్ అజ్మీరా ఆకాష్ నాయక్ తెలిపారు.మరియు ప్రభుత్వం చేపట్టిన సమయానికి సచివాలయ భవనం నిర్మాణం పూర్తి చేసి అప్పగిస్తామని తెలిపారు.

## కరోనాను జయించిన మృత్యుంజయుడు

# స్వతంత్ర సమరయోధుడు మెల్లవాయి గోవిందరెడ్డి



హైదరాబాదు : ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు మరియు సీనియర్ న్యాయవాది అయిన మెల్లవాయి.గోవింద రెడ్డి 97 వ సంవత్సరంలో కరోనా బారిన పడి గత నెల 23 వ తారీఖున సవేరా హాస్పిటల్ అనంతపురం నందు అడ్మిట్ అయి ఈరోజు అనగా మూడో తారీఖు శనివారం ఆరోగ్యవంతులుగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు.

ప్రస్తుత ఆయన వయస్సు 97 సంవత్సరములు. ఆయన ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయిన విషయాన్ని ఆయన కుమారుడైన హైకోర్టు న్యాయవాది ఎం.చిన్నపరెడ్డి తెలిపారు.

ఆయన డిశ్చార్జ్ కు ఎంతో మంది ఆయన గురించి ప్రార్థించి మరియు ఆ దేవదేవుడు ఆశీర్వాదంతో ఆయన బయటకు వచ్చారని తెలిపారు.

# నాటి ప్రతిభ ప్రోత్సహం ఏది

## - సాయం కోసం పేద విద్యార్థిని ఎదురుచూపు



దేవరాపల్లి: : గత ప్రభుత్వం హయాంలో ప్రతిభా ప్రోత్సాహకం కు ఎంపికైన ఒక పేద విద్యార్థిని నేటికీ ఆ సాయం కోసం ఎదురు చూడడం చాలా దయనీయం ప్రతిభా ప్రోత్సాహం కోసం ఎంపికైన వారందరికీ సాయంఅంది ఈ పేద విద్యార్థినికి రాకపోవడంతో ఆ పేద విద్యార్థిని కుటుంబం సాయం కోసం ఇంకా అధికారులు చుట్టూ తిరుగుతున్నారు. దీనికి దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన ఒక పేద విద్యార్థిని పులివెలుగుల వీణ ప్రస్తుతం డైట్ రెండవ సంవత్సరం చదువుతుంది ఈమె 2017- 18 లో దేవరాపల్లి కైరళీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 10వ తరగతి చదివింది. అప్పట్లో ఈ విద్యార్థిని కి 10/10 శాతం మార్కులు సాధించడంతో రాష్ట్ర ప్రతిభా ప్రోత్సాహక అవార్డుకు ఎంపికైంది. గత ప్రభుత్వం ప్రతిభా పురస్కారానికి ఎంపికైన వారికి మెడల్, ప్రశంసా పత్రం, మోడల్ ల్యాప్టాప్, 20 వేల రూపాయలు ప్రకటించింది. సాయం మిగిలిన వారికి అందించగా లీణ నాకు ఆ సాయం అందలేదు. దీంతో నాటి నుంచి నేటి వరకు ఈ పేద కుటుంబం ప్రతిభ సాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ పాటుపడుతున్నారు. ఎప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఆ సాయం అందించాలని విద్యార్థి లీ తల్లి ఎస్తేరు రాణి కోరారు. ఈ విషయమై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ప్రతిభగల పేద విద్యార్థులను తగ్గించాలని పలువురు కోరుతున్నారు.

# సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్ల, పారిశుధ్య కార్మికులకు సన్మానం



సన్మానిస్తున్న వైసిపి నేతలు

గొలుగొండ : ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం గొలుగొండ మండలం చీడిగుమ్మల గ్రామంలో సచివాలయ ఉద్యోగులకు, పారిశుధ్య కార్మికులకు, గ్రామ వాలంటీర్లకు గ్రామ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు సుర్ల గిరిబాబు మాట్లాడుతూ గ్రామస్వరాజ్య స్థాపన కోసం ఏర్పాటు చేసిన సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థతో రాష్ట్రంలో మంచి పాలన అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వాలంటిర్, సిబ్బంది సేవలను కొని యాడారు. ఈ కార్య క్రమంలో గొలుగొండ ఎస్సై నారాయణ రావు, ఏపిఎం గోవిందరావు, ఏపిఒ సుప్రియ, నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, లెక్కల అప్పలనాయుడు, ఇటంశెట్టి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు సత్యసాయినగర్ గ్రామానికి ఎన్నికలు

## గెలుపుపై భరణికాన రాజు ధీమా!



విశాఖపట్నం : జివిఎంసి 45వ వార్డులోని సత్యసాయి నగర్ గ్రామ పాలక వర్గానికి ఈ రోజు ప్రజా స్వామ్య పద్దతిలో ఎన్నికలు జరగనుంది. ప్రతి రెండేళ్లకో సారి జరిగే శ్రీ సత్యసాయి సంక్షేమ సాంస్కృతిక సంఘం ఎన్నికలు ఈ ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో భరణికాన రాజు, కారుకొండ రాజు, భరణికాన కృష్ణ ఈ ముగ్గురూ ప్రెసిడెంట్ పేనల్ అభ్యర్థులుగా బరిలో వున్నారు. ఈ కోలనిలో నివశిస్తున్న వారంతా అనేక కులాలకు చెందిన వేరే కావడం గమనార్హం. కారుకొండ రాజు, భరణి కాన కృష్ణలు పదేళ్లుగా పదవుల్లో ఉన్నప్పటికీ ఎటువంటి అభివృద్ధి సాధించ లేదనే కారణంతో భరణికాన రాజును గెలిపించి తీరుతా మంటూ స్థానికులు నిర్ణయించు కున్నట్టు తెలుస్తోంది. భరణికాన రాజు ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను వివసరిస్తూ, మంత్రి అవంతి శ్రీనివాస్, వైకాపా ఇంచార్జి కేకే రాజు, కార్పొరేటర్ అభ్యర్థి హనోక్ ద్వారా వార్డు ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చి ఓట్లను అభ్యర్థిస్తున్నారు.

ఈనెల 4న ఉదయం 8 గంటలకు సత్య సాయి నగర్ లోని శ్రీ విజయ దుర్గా ఆలయంలో ప్రారంభమయ్యే ఎన్నికల్లో శాని టైజర్లు, మాస్కులు, గౌజులు ధరించి, భౌతిక దూరాన్ని పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా తగిన ఏర్పాట్లు ఎన్నికల కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తున్నారు.

# ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకారసేవ



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధానంలో శనివారం శ్రీ సత్య దేవుని ప్రాకార సేవ ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ స్వామి.అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ రకముల సుగంధభరితమైన పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ భక్తుల నామ స్మరణ మంగళవాయిద్యాల నడుమ తూర్పు రాజగోపురం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు.అలాగే శనివారం కావడం తో శ్రీ స్వామివారి దర్శనార్థం భక్తులు వేలాదిగా శ్రీ సత్య దేవుని సన్నిధికి విచ్చేశారు.ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో వేద పండితులు,ఆలయ అర్చకులు కోట. సుబ్బయ్య,పరిచారకుడు ఘంటసాల.సతీష్ ఆలయ ఏఈవో కర్ర.శ్రీనివాస్ సూపరింటెండెంట్ పెండ్యాల. భాస్కర రావు,టెంపుల్ ఇన్స్పెక్టర్ వెదురుపాక. సత్యనారాయణ,రామకృష్ణ, కంచిభొట్ల రాంబాబు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రదేశ్ లో దళిత యువతులపై అత్యాచారాలు హేయం

## - యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలి

## - అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్నా



విశాఖపట్నం : ఉత్తర ప్రదేశ్ లో అత్యంత కిరాతకంగా దళిత యువతులపై లైంగిక అత్యాచారాలు,హత్యలు కొనసాగుతున్న ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలేదని అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి పి రాజేశ్వరరావు ధ్వజమెత్తారు .నగరంలోని జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సొసైటీ ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున ధర్నాకార్యక్రమానికి దిగారు. దళిత యువతి మనీషా పై అగ్రకుల దుండగులు అత్యాచారం,హత్య కు పాల్పడటంతో పాటు బాలరాంపూర్ లో మరికొందరు మరో దళిత బాలికపై దారుణానికి ఒడిగట్టారన్నారు . ఏ ఎం ఎస్ అధ్యక్షుడు ఇంటిగురుమూర్తి మాట్లాడుతూ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేదని తక్షణమే ఆ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు . మనీషా మృత దేహాన్ని కూడాతల్లిదండ్రులు తల్లిదండ్రులకు ఇవ్వకుండా పోలీసులే అర్ధరాత్రి సాక్ష్యాధారాలను సమాధి చేస్తూ దహనం చేయటం హేయమైన చర్యని మండి పడ్డారు .ప్రొఫెసర్ సి. ప్రజ్ఞ మాట్లాడుతూ యోగి ఆదిత్యనాథ్ భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి వచ్చారా లేక మనుధర్మ శాస్త్రం మీద ప్రమాణం చేశారా అనే సందేహం కలుగుతుందన్నారు. రాజ్యాంగానికి లోబడి పాలన సాగకపోవటం వల్లే దళితులకు రక్షణ కరువైదన్నారు .డి హెచ్ పి ఎస్ ఉపాధ్యక్షుడు బూసి వెంకట్రావు మాట్లాడుతూ నేరస్తులకు కొమ్ముకాసే విధంగా ఉత్తరప్రదేశ్లో ప్రభుత్వం చర్యలు ఉన్నాయన్నారు .న్యాయవాదివి. చిన్నారావు మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్లో రాష్ట్రపతి పాలన విధించాలని, జరిగిన ఘటనల జ్యుడీషియల్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ గౌరవాధ్యక్షుడు బొడ్డు కళ్యాణ రావు, ప్రతినిధులు వి.డి.పురుషోత్తం రావు ఏం. మల్లయ్య రాజు,బి. గౌతం బాబు. పివి. రమణ, కర్రి సత్యనారాయణ, భీం సేన కన్వీనర్ ఏం.రవి సిద్ధార్థ, న్యాయవాదులు దేవుడు, డి. భాస్కరరావు, పి. చిన్నయ్య,తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## రొంపల్లి పంచాయతీ పరిధిలోని

# మారుమూల గ్రామాలకు మంచి నీటి సౌకర్యం కల్పించాలి



అనంతగిరి : అనంతగిరి మండల పరిధిలో గల మారుమూల రొంపల్లి పంచాయతీ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమగ్ర సర్వే నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి, ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ అనంతగిరి మండలం రొంపల్లి పంచా యతీ కరకవలస గ్రామంలో ఇటీవల కాలంలో వింత వ్యాధితో కాలు చేతులు వాపులు వచ్చి 5 గురు గిరిజనులు మరణించారు సిపిఎం పార్టీ గ్రామంలో సర్వే చేయగా కళ్లుషిత నీరే వారికి ఆధారంగా ఉంది అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలి అన్ని గ్రామాలకు మెడికల్ కేంపులు ఏర్పాటు చేయాలి.

రొంపల్లి పంచాయతీ కేంద్రంలో 35 లక్షల వ్యయంతో నిర్మించిన మంచినీటి ట్యాంకు నిర్మాణానికి కరెంట్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో వృధాగా పడివున్నది. పసిని మర్రివలస. గాదిలోవ. బూరుగా. చిన్న కోనెల గ్రామాల్లో ఫారెస్టు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని చిలకలగెడ్డ పంచాయతీ పాలచింత దాసరితోట నుండి పసిని మీదుగా రాభ నుండి రోంపలీ పంచాయతీ వరకు 20 కిలోమీటర్ల రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేయడంజరిగింది ఈ విషయంపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి. మదు గారు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి ఫిర్యాదు చేయడం జరిగింది.



విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరించిన 2007 బ్యాచ్ కు చెందిన చప్పు ప్రదీప్ కుమార్ (సివిల్ పోలీసు కానిస్టేబుల్- 2076, గాజువాక పోలీసు స్టేషన్, విశాఖపట్నం సిటి) ను కమిషనర్ అఫ్ పోలీస్, విశాఖపట్నం సిటి పదివేల రూపాయలు బహుమతి ఇచ్చి సత్కరించారు. గాజువాకా పోలీసు స్టేషన్ లో రూ. 5000/- లంచం నిరాకరించి తన నిజాయితీని, చిత్తశుద్ధిని చాటిన శ్రీ ప్రదీప్ కుమార్ ను శ్రీ కమీషనర్ అఫ్ పోలీస్ అభినందించారు. సిటీ పోలీసు లో అవినీతికి తావు లేదని చెప్పారు.

# 8 నిముషాలలో కొత్త రైస్ కార్డు జారీ

పెద్దాపురం : బియ్యం కార్డుకు అర్హులైన వారికి వెంటనే బియ్యం కార్డు మంజూరు చేయాలన్న మన ప్రియతమ ముఖ్యమంత్రి వారి కోరిక మేరకు పెద్దాపురం పట్నంలో 10 వ సచివాలయంలో పెద్దాపురం బి.శ్రీదేవి తహసీల్దార్ పర్యవేక్షణలో 8 నిముషాలలోజి పెద్దాపురం నకు చెందిన పారాది సురేఖ, శీలం అన్నవరం ఇద్దరు మహిళలకు ఎనిమిది నిమిషా లలో లో రేషన్ కార్డు మంజూరు చేసి ఇ లబ్ధి దారులకు తాసిల్దారు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఇద్దరు మహిళలు ఆనందంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

తాసిల్దార శ్రీదేవి మాట్లాడుతూ తూ.గో జిల్లాలో మొట్టమొదటిసారిగా ఎనిమిది నిమిషా లలో రేషన్ కార్డు అందించిన సచివాలయం సిబ్బందిని తాసిల్దార్ బి.శ్రీదేవి, కమిషనర్ రాజశేఖర్ అభినందనలు తెలియజేశారు కార్య క్రమంలో సచివాలయ సిబ్బంది వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

### 28వవార్డులో సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి సంవత్సరం అయిన నేపథ్యంలో

## థాంక్యూ సీఎం కార్యక్రమం



విశాఖపట్నం : గాంధి జయంతి మరియు గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి సంవత్సరం అయిన నేపథ్యంలో గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ 28 వార్డ్ గౌరిస్ట్రీట్ సచివాలయం లో ఆధ్వర్యంలో థాంక్యూ సీఎం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీలు, వాలం టీర్స్ అందరూ పాల్గొని గ్రామ వార్డ్ సచివాలయం ద్వారా ప్రజలకు సేవ చేయటం లో తమ వంతు కృషి చేస్తాం అని తెలిపారు .సచివాలయం ఇంచార్జి అడ్మిన్ సెక్రటరీ, వైజాగ్ సచివాలయం ఎంప్లాయిస్ ఫెడరేషన్ విశాఖ పట్నం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ...

సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజలకు సేవలు చేరువ చేసిన ముఖ్యమంత్రికి ప్రజలు అదే విధంగా ఒక లక్షా 34వేల ఉద్యోగాలు పొందిన సచివాలయ సిబ్బంది రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు జానుబాబు, సుడివరపు రాజు, అమృత దీప్తి, వాలంటీర్స్ కనక, ఆషియా, నాగలక్ష్మి, అరుణ, గీత ప్రసాద్, కావేరి, చైతన్య, ప్రసాద్, గుణవతి పాల్గొన్నారు.

### సబ్బం హరి ఇంటి ప్రహారిగోడను ఎటువంటి సమాచారం లేకుండా

# కూల్చివేయడం దారుణం

### గంటా నూకరాజు

భీమునిపట్నం : మాజీ పార్లమెంటు సభ్యులు, విశాఖపట్నం నగర మాజీ మేయర్ సబ్బం హరి ఇంటి ప్రహారిగోడను ఎటువంటి సమాచారం లేకుండా కూల్చివేయడం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిరంకుసత్వానికి నిదర్శనమని తెలుగుదేశం పార్టీ భీమిలి నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు అన్నారు.స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సబ్బం హరి లీగల్ గా వుడా నుండి మూడు ప్లాట్ లు కొని, వుడా అప్రూవల్ ప్రకారం 10 అడుగుల రోడ్డు ఉంటుందని, దానికి అనుకొని ఉన్న గోడను అక్రమ కట్టడమని చెప్పి అర్ధరాత్రి వేళలో పోలీస్ వారిని మోహరించి పడగొట్టవలసిన అవసరం ఎందుకని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు.

రాజశేఖర్ రెడ్డి గారిలో సగం అయినా పాలనా దక్షత లేని వారిచేతిలో రాష్ట్రం ఉందని అన్నారు. సబ్బం హరి ని మానసికంగా ఇబ్బంది పెట్టడం కోసం చేస్తున్న చర్య అని, భయపడే వ్యక్తి సబ్బం హరి కాదనీ అన్నారు. ప్రతిపక్ష నాయకులను భయపెట్టి, మభ్యపెట్టి ఎన్నాళ్ళు పాలన చేస్తారని ఇలాంటి దుశ్చర్యలు ఇకనైనా మానుకోవాలని ఆయన అన్నారు.

# హరిహర సదన్ కాటేజీ నిర్మాణానికి

## రూ.5,00,000/- విరాళం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్న వరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి దేవ స్థానం నందు గల హరిహర సదన్ కాటేజీ నందు ఒక్క రూమునకు గాను విశాఖ పట్నం కు చెందిన శ్రీమతి సారిపల్లి.ఉమాదేవి రూ.5,00, 000/- విరాళ ము దేవ స్థానం పిఆర్వో కొండలరావు కు అంద జేశారు. ఈ సంద ర్భంగా పిఆర్వో వీరిని అభినందించారు.

# కార్మిక చట్టాలు అమలు చేయాలి

### - ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ




దేవరాపల్లి : కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఏఐటీ యూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ అన్నారు. దేవరాపల్లిలో శనివారం భవన నిర్మాణ కార్మికులు, రిక్షా కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారు. నాలుగు రోడ్లు కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు. అనంతరం స్థానిక డైలీ మార్కెట్ వద్ద మండల కన్వీనర్ రాయి సింహాద్రప్పుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ప్రతి కార్మికుడు జీవించే హక్కుగా ఉన్న కార్మిక సంక్షేమ బోర్డు రక్షణకే పోరాడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో లూటీ చేసిన 450 కోట్లు తిరిగి జమ చేయాలన్నారు. ప్రతి కార్మికుడికి కరోనా సాయంగా 10 వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కోన లక్షణ్, మండల కార్యదర్శి రొప్పల రాజు, మహిళా నాయకురాలు లెక్కల లక్ష్మి, జైభీమ్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కాటపల్లి సన్యాసిరావు, సలుగు నాగరాజు, రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు సిమ్మ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం మరియు స్వచ్ఛ భారత్ పై తీసిన లఘు చిత్రానికి

## మణిభూషణ్ కు ఉత్తమ అవార్డు



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ అండ్ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్, రాబ్ ఫిలింస్ ఇంటర్నేషనల్, టీవీ టూరిజం ఛానల్ అధినేత ప్రముఖ దర్శకుడు శ్రీ మణి భూషణ్ గారికి నగరం లో గురజాడ కళాక్షేత్రం లో మహాత్మా గాంధీ 151 వ జయంతి ని పురస్కరించుకొని విశాఖ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ అద్వర్యం లో జరిగిన విశాఖ స్వచ్ఛ మహోత్సవం 2020 కార్యక్రమం లో భాగంగా ఉత్తమ లఘు చిత్రలకు అవార్డులును విజయసాయి రెడ్డి ఎంపి చేతులమీదుగా, అధికారుల సమక్షం లో అందజేశారు అందులో భాగంగా జాతీయ స్థాయి అవార్డు గ్రహీత మణి భూషణ్ రచన మరియు దర్శకత్వం లో వచ్చిన చిత్రానికి ఉత్తమ అవార్డు ను అందజేశారు. ఈ సందర్భంగా మణి భూషణ్ గారు మాట్లాడుతూ , ప్రకృతి మరియు పర్యావరణం కాపాడేందుకు ఈ 3ప్రిన్సిపల్ అనేవి చాల ఉపయోగపడతాయని, REDUCE , REUSE , RECYCLE అనే మూడు సూత్రాలు పాటించడం వలన మనం పర్యావరణాన్ని సమతుల్యత లో ఉంచగలమని. భావితరాలకు , స్వచ్ఛమైన గా, నీరు , వాతావరణం అందించగలమ . ఈ చిత్రం ద్వారా ప్రజల్ని చైతన్య పరచే కథనం తో చాల కష్టపడి ఒక్క రోజులోనే ఈ చిత్రాన్ని రూపొందించామని, ఈ చిత్రం లో నటించిన నటీనటులు, ఆదిత్య భూషణ్,గణేష్, ప్రణవి, ముత్యాలరావు,సత్యం నాయుడు, మహేష్, సీత దేవీ, చాలాబాగా నటించారని. ఈ చిత్రానికి పనిచేసిన కెమెరా శేషగిరి , ఎడిటింగ్ నీరజ భూషణ్, నిర్మాత ఆదిత్య భూషణ్ మరియు టీం అందరకి శుభాకాంక్షలు తెలిపారు. అందరు స్వచ్ఛత ను పాటించాలని స్వచ్ఛత అనేది ఒక కార్యక్రమం కాదని ఉద్యమం అని పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు 'వనితా వాకర్స్' సేవలు భేష్




విశాఖపట్నం : ఇటీవల ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రభుత్వ,ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో,9,10 వ తరగతుల విద్యార్థులకు సందేహాలు నివృత్తి పేరిట ప్రారంభించింది, దీనిలో భాగంగా విశాఖ నగరంలోని మాధవ ధార మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులకు శనివారం మురళీ నగర్ వనితా వాకర్స్ క్లబ్ సభ్యులు ఆర్థిక సహాయంతో శానిటైజర్లు,నోట్స్ పుస్తకాలు,ఇతర పౌష్టికాహర కిట్లు అందజేసారు,ఈ కార్యక్రమానికి అతిదులుగా వాకర్స్ 101 గవర్నర్ పిల్లా అర్జునుడు,చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు సీతారాం,మురలి నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సనపల వరప్రసాద్,పొందూరు సూర్యనారాయణ లు హాజరై వారి చేతులు మీదుగా అందజేశారు. ,అనంతరం గొండు సీతారాం మాట్లాడుతూ ఇటీవల ఈ పాఠశాలను తమ ఫోరం సభ్యులు సందర్శించినప్పుడు విద్యార్థులు తమకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు శానిటైజర్లు అందించక పోవడం వల్ల భయభ్రాంతులకు గురౌతు తరగతి గదుల్లోకి వస్తున్నామని ఆవేదన చెందారని అన్నారు,ఈ విషయాన్ని ఫోరం సభ్యులు వనితా వాకర్స్ క్లబ్ పాలక వర్గం దృష్టికి తీసుకువెళ్ళారు, దీనికి స్పందించి త్వరితగతిన శానిటైజర్లు విద్యార్థులకు సమకూర్చడం హర్షణీయమని, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం(సీఆర్పీఎఫ్)తరపున వనితా వాకర్స్ క్లబ్ కు అభినందనలు తెలుపుతున్నామని అన్నారు. వాకర్స్ 101 గవర్నర్ పిల్లా అర్జునుడు, వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు జె.ఉమాదేవి,ఉపాధ్యక్షురాలు జ్యోతి లు మాట్లాడుతూ కరోనా లాక్ డౌన్ ఆరంభం నుండి తమ క్లబ్ నిర్విరామంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలోని అన్ని వర్గాలతో పాటు పిల్లల ఆదరాభిమానాలు పొందగలిగామని గుర్తు చేశారు,సీఆర్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సీతారాం పిలుపు మేరకు సామాజిక సేవలో భాగంగా విద్యార్థులకు కరోనా వ్యాధి నుండి దూరం చేయాలనే ఏకైక లక్ష్యంతో ఈ శానిటైజర్లు,నోట్స్ పుస్తకాలు పంపిణీ నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు,

ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు కార్యదర్శి వినీల,కోశాధికారి మహాలక్ష్మి, జయ,ప్రమీల రావు,సుజిత, బిందు రాణీ,సుజిత తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు రైవాడ లో ఉచిత కంటి వైద్య శిబిరం

దేవరాపల్లి : మండలంలోని రైవాడ గ్రామంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి ఉచిత కంటి వైద్య శిబిరం శ్రీ రాఘవేంద్ర కంటి ఆసుపత్రి డాక్టర్ మురళి ఆధ్వర్యంలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక మండల అధ్యక్షులు కె. వి. రమణ స్థానిక వైసీపీ నాయకులు ఉగ్రుకుల అప్పారావు, తెలియజేశారు. ఈ సదవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### నూతన విద్యా విధానం ఉపసంహరించాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ...

## ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన తెలిపిన అంగన్‌వాడీలు

పెద్దాపురం : నూతన విద్యావిధానం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, అంగన్ వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఎ.పి. అంగన్ వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పెద్దాపురం సిడిపిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు మరియు హెల్పర్లు పాల్గొన్నారు. ఈ ధర్నాను ఉద్దేశించి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు, సిఐటియు మండల కార్యదర్శి దాడి బేబి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగంలో కేంద్రీకరణ, వ్యాపారీకరణ, మతతత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో నూతన విద్యా విధానం 2020 న ఆమోదించిందని. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్నా కనీసం రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించకుండా, అత్యుత్సాహంగా పార్లమెంటులో చర్చ లేకుండా ఏకపక్షంగా కేబినేట్ ఆమోదించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్సాహంగా ఎన్ ఈపీ - 2020 అమలు చేయడానికి పాఠశాలల్లో 5 సెంట్లు స్థలం కేటాయించాలని నిర్ణయించిందని, వెయ్యి జనాభా పరిధిలో లబ్ధిదారులకు అందుబాటులో ఉన్న అంగన్ వాడీ సెంటర్‌లో అనేక మార్పులు చేస్తున్నారని అన్నారు..45 సంవత్సరాలు పటిష్టంగా ఉన్న అంగన్ వాడీ వ్యవస్థను ధ్వంసం చేసే పని ప్రారంభమైందని తెలిపారు.

11,600 అంగన్ వాడీ సెంటర్ ను ఎలమెంటరీ స్కూల్స్ కు అనుసంధానం చేసి వైఎస్ఆర్ ప్రీ స్కూల్ మార్పులు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇదే గాని జరిగితే మొత్తం అంగన్ వాడీ వ్యవస్థ నిర్వీయంతో పాటు.పిల్లలు, గర్భిణులు పౌష్టికాహారానికి దూరం అయిపోతారని అన్నారు. అంగన్ వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగై గుర్తించాలని డిమాండ్ చేసారు. ధర్నా అనంతరం సిడిపివోకి వినతి పత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షురాలు ముప్పాల సావిత్రి, సి ఐ టి యు సహాయ కార్యదర్శి ఎస్ శ్రీనివాసు. జి అన్నపూర్ణ .నాగవేణిమ్మ .వన కుమారి . సత్యవేణి. అమ్మాజీ. రాజాలక్ష్మి. సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఐద్వా నుంచి ఐద్యా అధ్యక్షురాలు వై అనంతలక్ష్మి. ఆర్ సుబ్బలక్ష్మి. కుమారితదితరులు మద్దతు తెలిపారు.

# జీవకారుణ్యం మానవాళికి మేలుకరం

## ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం ( అక్టోబర్ 4)




జంతువులు ప్రకృతి ప్రసాదించిన వరం అవి సహజీవనం గడపడానికి ఎక్కువుగా ఇష్టపడతాయి. మనిషి వేటాడటం, జంతు మాంసం తినడం ప్రారంభించాక జీవకారుణ్యం నశించి, వన్యప్రాణులు అంతరించిపోతున్నాయి. ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం అక్టోబర్ 4న జంతుప్రేమికులు ప్రపంచం నలుమూలల జరుపుతారు. 1931లో కేవలం ఉనికి కోల్పోతున్న జంతువుల కోసమే మొదట ఈ దినోత్సవాన్ని ఉద్దేశించారు. ఆ తరువాత దీని పరిధి విస్తరించి భూమి మీద ఉన్న జంతువులన్నింటినీ సంక్షేమానికి ఈ రోజున కేటాయించారు. జంతువులు మనకు తోడుగా, ఆహారమిచ్చేవిగా, పర్యావరణాన్ని కాపాడేవిగా బహురకాలుగా మానవజాతితో సంబంధం కలిగి ఉన్నాయి. వాటి పట్ల క్రూరత్వం వీడి దయ, ప్రేమ, అభిమానం చూపాలని ఈ దినోత్సవం సందేశమిస్తుంది. జంతు సంక్షేమానికి సంబంధించి 1960లో పార్లమెంట్ లో చట్టం ప్రవేశ పెట్టబడింది. ఈ చట్టం ప్రకారం జంతువులను ఉద్దేశ్య పూర్వకంగా గానీ, నిర్లక్ష్యంగా గాని బంధించిన, ఇబ్బంది కలిగించిన శిక్షార్హులు. డిసెంబర్26, 1960 నుంచి ఈ చట్టం అమలులోకి వచ్చింది. మూఢ నమ్మకాలను నివారించేందుకు 1950లో ఆంధ్ర ప్రభుత్వం జంతువులు, పక్షుల బలి నిషేధ చట్టాన్ని ప్రవేశ పెట్టింది. ప్రపంచంలో పులుల సంఖ్య తగ్గింది. ఏనుగులు తగ్గాయి. జింకలు ఎగిరిపోయాయి. తిమింగలాలు సైతం తరిగిపోతున్నాయి. మిగిలిన జంతుజాలాన్ని జూ లలో పెట్టి రక్షించుకుంటున్నాము. సర్కస్ లలో ఆడిస్తున్నాము. అడవుల్లో ఉండే పులులు, సింహాలు, ఏనుగులు సైతం రోడెక్కి నగరాల బాట పడుతున్నాయి. మనిషికి దగ్గర పోలికలుండే గోరిల్లాలు ఆఫ్రికా దేశాలైన రువాండా, జైరే, ఉగాండాలో మనుగడ సాగిస్తున్నాయి. జపనీయులు తిమింగలాలను ఇష్టంగా తింటారు. ప్రతి సంవత్సరం లక్ష తిమింగలాలకు పైగా వేటగాళ్ల వశం అవుతున్నాయి. 90 శాతం తిమింగలాలు నౌకలను ఢీ కొని మరణిస్తున్నాయి. ఆసియాలో ఏనుగు జాతి ప్రమాదం అంచులో ఉంది. పులి చర్మాల కోసం పులులను వేటాడటం తో ఇండో- చైనీస్ పులుల సంఖ్య తగ్గిపోతుంది. అప్పుడెప్పుడో హైదరాబాద్ జూ పార్కులో అర్ధరాత్రి మానవ మృగం గోడదూకి సందర్శకులకు ముచ్చట గొలిపే 'సాఖీ' ని పాశవికంగా హత్యచేసి చర్మం ఒలుచుకొని వెళ్ళింది. దంతాల కోసం ఏనుగులు కూడా మాయమవుతున్నాయి. మనిషికన్నా విశ్వాసం గల జంతువు కుక్క సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతుంది. పోషణ కరువై వీధుల పాలవుతున్నాయి. వన్యప్రాణుల సంరక్షణ ఉద్దేశ్యంతో ప్రభుత్వాలు చట్టాలు చేశాయి. జంతువుల్ని వేటాడితే కోర్టుకు ఈడ్చిన సంఘటనలున్నాయి. జింకలను వేటాడినందుకు పేరున్న ప్రముఖులకు శిక్షలు పడ్డాయి. బ్లూ క్రాస్ వంటి స్వచ్ఛంద సంస్థలు జంతువుల పట్ల జీవకారుణ్యాన్ని ప్రదర్శించాలని సూచిస్తుంటాయి. ఏది ఏమైనా జంతువులు సైతం ప్రకృతిలో ని భాగాలే. మాటలు రాని జంతువుల పట్ల మమకారం, జాలి, కరుణ చూపించాల్సిన భాధ్యత మనుష్యులదే.

## 33వార్డు మాజీ కార్పోరేటర్ ఆచారి (నానాజీ )

## విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో వైస్సార్సీపీ చేరిక



విశాఖపట్నం : 33వార్డు కార్పొరేటర్ అభ్యర్థి పచ్చిరాపల్లి లక్ష్మిరాము ఆధ్వర్యంలో 33వార్డు మాజీ కార్పొరేటర్ ఆచారి (నానాజీ )విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ సమక్షంలో వైస్సార్సీపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు ఎ.మహేష్, పి.కృష్ణా రెడ్డి, పి.వి.ఎన్. రెడ్డి, వి.రాము, కె.హేమ, చిన్న, సంప్రీత్, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు "వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిలి గట్స్ ఉన్న నాయకుడని, తండ్రికి తగ్గ తనయుడిగా పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు చేపట్టి, బడ్జెట్ లో పొందుపరిచిన ప్రతీ పైసా ప్రజలు చేర్చటములో చేసిన కృషి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి అని, లిరాజ్యాంగ ప్రధాత డా.బి.ఆర్.అంబెద్కర్లి ఆశయాలను నెరవేర్చేంచేందుకు పడే తపన కలిగిన పేదల పాలిట ఆశాజ్యోతి, బడుగు బలహీన వర్గాలకు ఆషాకిరణం, లిజాతిపిత మహాత్మా గాంధీజీలి కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్లులి వ్యవస్థ కులం-మతం-పార్టీలకతీతంగా లిసీఎం జగన్లి గారి ఆలోచనలకు అనుగుణంగా ప్రతి సంక్షేమ కార్యక్రమం నేరుగా ప్రజల చెంతకే చేరేలా లిసచివాలయ వ్యవస్థ, వాలంటీర్లులి అద్భుతంగా పని చేస్తున్న తీరును ప్రజలు కళ్లారా చూస్తూ వైస్సార్సీపీ పార్టీలో చేరటానికి ఉత్సాహం కనపరుస్తున్నారని తెలియజేసారు.

ఈ రోజు ఎమ్మెల్యే గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన 34 వార్డ్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి.గరికిన గౌరి వార్డ్ కమిటీ సభ్యులు, 38వార్డ్ మాజీ కార్పొరేటర్ఉమా మహేశ్వర రావు, దక్షిణ టి.ఎల్.ఎఫ్.ప్రెసిడెంట్ శ్రీమతి.బేహారా వెంకటరత్నం వార్డ్ కమిటీ సభ్యులు, 31వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి శ్రీ.బత్తిన నాగరాజు మహిళ కమిటీ, వుడా నైట్ బజార్ హ్యాకర్లు ప్రెసిడెంట్ జగన్, సెక్రటరీ శ్రీనివాస్, బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు వాసుపల్లి రాజు, సాయి మరియు శ్రీ.టెకీ ప్రసాద్ ( బంగారం వ్యాపారి)

తదితరులు ఎమ్మెల్యే గారిని పూలమాలలిచ్చి, మెమోంటాలతో షాలువాలతో ఘనంగా సన్మానించారు.

# మావోయిస్టులారా... అభివృద్ధిని అడ్డుకోవద్దు

## - మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజనుల ర్యాలీ



జి.మాడుగుల:- మారుమూల గ్రామాల్లో రహదారులు, సెల్ టవర్ల నిర్మాణానికి మావోయిస్టులు అడ్డుపడవద్దని మావోయిస్టులకు వ్యతిరేకంగా గిరిజనులు శనివారం ర్యాలీ చేశారు. పెదబయలు మండలం బొంగరం నుంచి జి.మాడుగుల మండలం బోయితిలి వరకు సుమారు 800 మంది గిరిజనులు మావోయిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. ప్రభుత్వం మంజూరు చేసిన రహదారులు, సెల్ టవర్ల నిర్మాణ పనులను మావోయిస్టులు అడ్డుకోవద్దని, ఆ నిర్మాణాలు దగ్గరుండి చేసుకుంటామని గిరిజనులు ముక్త కంఠంతో నినాదించారు. మన్య ప్రాంత అభివృదికి మావోయిస్టులు సహకరించాలని గిరిజనులు నినాదాలు చేశారు. గ్రామ సచివాలయ, గ్రామ వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ఇంటింటికీ అందుతుందని, పింఛన్లు, అమ్మఒడి, గిరిజనులకు ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు పంపిణీ వంటి పలు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుతుందన్నారు. గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే ముందుగా రహదారి సదుపాయం, సెల్ కమ్యూనికేషన్ కావాలని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఒక ముఖ్య ఉద్దేశ్యంతో ప్రభుత్వం రహదారులు, సెల్ టవర్లు మంజూరు చేస్తుందన్నారు. కొన్ని చోట్ల ఇప్పటికే రహదారులు, సెల్ టవర్లు నిర్మాణాలు జరిగిందని, మరికొన్ని చోట్ల మావోలు అడ్డంకితో ఆగిపోయిందన్నారు. రహదారులు, సెల్ టవర్లు, ఇతర ప్రభుత్వ పథకాలు అమలు విషయంలో మావోయిస్టులు అడ్డుపడవద్దని గిరిజనులు అన్నారు.

# ఉన్నత విద్యకు ఉదారంగా రుణాలు



శ్రీకాకుళం : ఉన్నత విద్యకు ఉదారంగా రుణాలు అందిస్తామని భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్.బి.ఐ) విశాఖపట్నం మాడ్యూల్ డిప్యూటి జనరల్ మేనేజర్ (డిజిఎం) కె.రంగనాథ్ తెలిపారు. నీట్, జెఇఇ, ఐఐటి, ఐఐఎం వంటి ఉన్నత విద్యా సంస్థలలో అర్హత సాధించి ఆర్థిక స్థోమత కారణంగా ఎవరూ చేరకుండా ఉండి పోవలసిన అవసరం లేదని అన్నారు. అర్థిక స్థోమత తక్కువగా ఉన్న అర్హత సాధించిన విద్యార్థులకు ఉదారంగా విద్యా రుణాలు అందించుటకు ఎస్.బి.ఐ సిద్ధంగా ఉందన్నారు. విద్యా రుణాలలో 99 శాతం మేర ఎస్.బి.ఐ అందిస్తుందని ఆయన చెప్పారు. శ్రీకాకుళం పర్యటనకు శని వారం విచ్చేసిన డిజిఎం పలు శాఖలను తనిఖీ చేసారు. జిల్లా పరిషత్ ఎస్.బి.ఐ శాఖను తనిఖీ చేసి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు.

**శ్రీకాకుళం రీజియన్ నుండే 35 శాతం వ్యాపారం :**

శ్రీకాకుళం రీజియన్ నుండి విశాఖపట్నం ఎస్.బి.ఐ మాడ్యూల్ కు 35 శాతం వ్యాపారం జరుగుతోందని రంగనాథ్ తెలిపారు. విశాఖపట్టణం మాడ్యూల్ లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ వరకు 8 రీజియన్లు, 250 శాఖలు పనిచేస్తున్నాయని వివరించారు.

దేశంలో120 మాడ్యూల్స్ ఉండగా విశాఖపట్నం మాడ్యూల్ ఉత్తమ ప్రతిభ కనబరుస్తోందని చెప్పారు. డిజిటలైజేషన్, ఎన్.పి.ఏ పెండెన్సి, అడ్వాన్సులు మంజూరు తదితర విభాగాలలో ముందువరసలో ఉందని తెలిపారు. విశాఖ మాడ్యూల్ లో రూ.30 వేల కోట్ల అడ్వాన్సులు ఉండగా శ్రీకాకుళం రీజియన్ లో రూ.10 వేల కోట్లు ఉన్నాయని, డిపాజిట్లలో రూ.55 వేల కోట్లు ఉండగా శ్రీకాకుళం రీజియన్ నుండి రూ.21 కోట్లు ఉన్నాయని తెలిపారు. విశాఖ మాడ్యూల్ కు శ్రీకాకుళం వెన్నుదన్నుగా నిలుస్తోందని పేర్కొంటూ మొత్తం వ్యాపారంలో 35 శాతం శ్రీకాకుళం రీజియన్ నుండి వస్తోందని వివరించారు. సీనియర్ సిటిజన్లు ఎక్కువగా ఎస్.బి.ఐలో డిపాజిట్ చేస్తున్నారని, ఎస్.బి.ఐ మ్యూచువల్ ఫండ్, ఎస్.బి.ఐ లైఫ్, హెల్త్ ఇన్సూరెన్సు రంగాలు మంచి ప్రగతిలో ఉన్నాయని చెప్పారు. కోవిడ్ దృష్ట్యా ప్రకటించిన మారటోరియం కాలంలో వడ్డీ వెసులుబాటు కల్పించుటకు ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. కోవిడ్ సమయంలో ఎస్.బి.ఐ ఖాతాదారులు చక్కటి సహకారం అందించారని కొనియాడారు. ఆత్మనిర్భర్ భారత్ పథకం క్రింద ఖాతాదారులకు 20 శాతం మేర గ్యారంటీడ్ లోన్ కల్పించామని చెప్పారు. ప్రభుత్వ పథకాలకు ఎస్.బి.ఐ చక్కటి సహకారం అందించిందని చెప్పారు. విశాఖ కెజిహెచ్ కు కోవిడ్ సమయంలో 4 వెంటిలేటర్లు పంపిణీ చేసామని, సింహాచలం ఆలయానికి భక్తుల సేవలకు గాను ఒక బస్సును అందించామని చెప్పారు.

# గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలనేది ఆశయం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్



శ్రీకాకుళం : గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలనే ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన క్రిష్ణ దాస్ అన్నారు. నరసన్నపేట పట్టణంలోని దేశవానిపేటలో గ్రామ సచివాలయ భవనాన్ని ఉప ముఖ్య మంత్రి ప్రారంభించారు. సచివాలయ ప్రాంగణంలో రైతు భరోసా కేంద్రం (ఆర్బికే) భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. అనంతరం వైయస్సార్ జలకళ పథకం బోర్ రిగ్గును జెండా ఊపి ప్రారంభించారు. ఉప ముఖ్య మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ అమలులోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి అయిందన్నారు. స్వతంత్ర భారతదేశంలో మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఒక్క ఆంధ్రప్రదేశ్లోనే సాకారమైందని పేర్కొన్నారు. మహాత్ముడి జయంతి రోజునే సరిగ్గా ఏడాది కిందట ఆంధ్రప్రదేశ్లో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ప్రారంభమైందని చెప్పారు. దశాబ్దాల పరిపాలన చేసిన వారు, రాజకీయ అనుభవం ఉన్న వారు చేయలేని గ్రామ స్వరాజ్యం అనే సంకల్పాన్ని వై.ఎస్.జగన్ అనే యువకుడు చేసి చూపించారని కొనియాడారు. దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూసేలా వినూత్నమైన విధానాన్ని ప్రవేశపెట్టారని, ప్రభుత్వ పాలనను గ్రామాల చెంతకు చేర్చారని చెప్పారు. ముందు చూపు ఉన్నవాడే సరైన నాయకుడని పేర్కొంటూ ఇలాంటి నాయకుడే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. దీనికి నిదర్శనం ఆయన పాలన అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రజలకు ఏమి చేయాలన్న దానిపై స్పష్టతతో, ఏమి చేస్తాననే విషయం ముందుగానే ప్రజలకు తెలియజేసారని ఉప ముఖ్య మంత్రి తెలిపారు. నవరత్నాలు, గ్రామ సచివాలయాలు.. ఇలా ప్రతి అంశాన్ని సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందే ప్రజలకు వివరించారని, మాటల్లో కాదు చేతల్లో చూపించే సీఎంగా, బాధ్యతలు చేపట్టిన మొదటి ఏడాదే గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారని వివరించారు. గ్రామ స్థాయి నుంచి పరిపాలన జరగాలని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేసే పథకాలు చేరువ కావాలనే ఆలోచనతో, లక్ష్యంతో గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందడమే కాకుండా వాలంటీర్లతో కలుపుకొని 4.20 లక్షల మందికి ఉద్యోగాలు లభించాయని చెప్పారు. 560కి పైగా సేవలను సచివాలయాల ద్వారా గ్రామాల్లోనే అందిస్తున్నామని ఆయన అన్నారు. గ్రామ సచివాలయానికి అదనంగా రైతులు, పాడి రైతులకు సేవలందించేందుకు వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారని, వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి వై.ఎస్.ఆర్ విలేజ్ క్లినిక్ పేరిట ఆస్పత్రిని కూడా ఏర్పాటు చేయనున్నారని వివరించారు. గోదాములు, శీతల గిడ్డంగులు కూడా గ్రామ సచివాలయ ప్రాంగణంలోనే ప్రభుత్వం నిర్మిస్తోందని చెప్పారు. వచ్చే ఏడాది ఇదే సమయానికి ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్లకు భవనాలు, గోదాము, శీతల గిడ్డంగులు అందుబాటులోకి రానున్నాయని ఉప ముఖ్య మంత్రి చెప్పారు. రాష్ట్రంలో 30 లక్షల మంది పేదలకు ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని, పరిపాలన వికేంద్రీకరణ కోసం మూడు రాజధానులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ సంకల్పించారని ఆయన చెప్పారు.



# ప్రమాదవశాత్తు నీటిలో కొట్టుకుపోయిన శవాన్ని వెలికితీత



కమలాపురం: కమలాపురం మండలంలో గత బేస్తవారం కాజీపేట నుండి కమలాపురం మీదుగా కడప కు మోటార్ బైక్ పైన భార్యాభర్తలిద్దరూ వస్తుండగా....

పాడేరు వంతెనపై ప్రమాదవశాత్తు నీటిలో చిన్న చెప్పలిగ్రామానికి చెందిన శరత్ చంద్రారెడ్డి 27 అనువ్యక్తి కొట్టుకు పోయిన విషయం తెలిసిందే.

అప్పటి నుండి శవం కోసం అగ్నిమాపక శాఖ, మరియు స్థానిక పోలీసులు గాలిస్తున్నప్పటికి శనివారం ఉదయం ప్రొద్దుటూరు నుండి స్థానిక అగ్ని మాపక శాఖ ఏస్ ఐ నాగేశ్వర్ రెడ్డి రెస్క్యూ బోటును తెప్పించి శిక్షణ పొందిన అగ్నిమాపక రెస్క్యూ టీమ్ తో వెలికితీయడం జరిగింది అని కమలాపురం అగ్నిమాపక శాఖ అధికారి ఎన్.నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

## జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో మంత్రి కురసాలకు వినతి

కాకినాడ రూరల్ : జర్నలిస్టుల సమస్యలను పరిష్కారం కోరుతూ ఏపీడబ్ల్యుజెఎఫ్,నేషనల్ అలియన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్( ఎన్ ఏ జె )ఏపీ డబ్ల్యు జె ఎఫ్ సిటీ కార్యదర్శి బిందాన సురేష్ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రోసెసింగ్ శాఖ మంత్రి కురసాల కన్నబాబు క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా మంత్రి కురసాల స్పందిస్తూ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను తక్షణమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. కరోనా వైరస్ మహమ్మారి వ్యాప్తి చెందుతున్న తరుణంలో పాత్రికేయులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం బిందాన సురేష్ మాట్లాడుతూ కోవిడ్ నియంత్రణ లో జర్నలిస్టుల సమస్యల పరిష్కరిం చాలని, కరోనాబారినపడిన జర్నలిస్టుల కు ప్రభుత్వం రూ.25 వేల ఆర్థిక సహాయం అంద జేయాలని, అలాగే జర్నలిస్టులకు తక్షణమే వైద్య సహాయం అందించాలని,ఎన్నికల ప్రణాళి కలలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారన్నారు.

దీనికి మంత్రి కురసాల కన్నబాబు సానుకూలంగా స్పందించారని ముఖ్యమంత్రికి తెలియజేస్తానని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు.

### నిర్మాణంలో ఉన్న రైతు భరోసా, గ్రామ ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు

# మార్చి 31 నాటికి పూర్తిచేయాలని అధికారులకు ఆదేశం



### జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్

విశాఖపట్నం, అక్టోబరు,3: నిర్మాణంలో ఉన్నరైతు భరోసా కేంద్రాలు, గ్రామ ఆరోగ్ర కేంద్రాలు, గ్రామ సచివాలయాలు మార్చి 31 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కశింకోట మండలం కొత్తపల్లి గ్రామ సచివాలయాన్ని పరిశీలించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పడి ఒక సంవత్సరం పూర్తయిన సంధర్బంగా సచివాలయాల పనితీరుపై విశ్లేషణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించుటకు తీసుకోవలసిన చర్యలు పై సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సచివాలయంనకు 2 కంప్యూటర్లు, ప్రింటరు, లామినేషను మిషను, కుర్చీలు, అల్మారాలు సరఫరా చేయడమైనదని తెలిపారు. సచివాలయాలలో కల్పిస్తున్న మౌళిక సదుపాయాలను పరిశీలించుటకు ప్రతివారం ఒక మండలం తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయాల ద్వారా 543 సేవలు అందిస్తున్నామని, సచివాలయ ఉద్యోగులంతా చురుకుగా పనిచేసి ప్రజలకు మంచి సేవలందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. సచివాలయాల ద్వారా అందించే ప్రతి పని నిర్ణీత సమయంలో పూర్తిచేయాలన్నారు. సచివాలయంలో అందించే సేవలలో రేషనుకార్డు, ఫించన్లు, ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థల పట్టాలకు సంబంధించిన సమస్యలను అధిక ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని తెలిపారు. జిల్లాలో గ్రామీణంలో 739, అర్బన్ లో 602 మొత్తం 1341 సచివాలయాలు ఉన్నాయని తెలిపారు. 350 కోట్ల రూపాయలతో 558 గ్రామ ఆరోగ్య కేంద్రాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 702 రైతు భరోసా కేంద్రాలు, 712 సచివాలయాలు, 558 గ్రామ ఆరోగ్య కేంద్రాలు నిర్మాణంలో ఉన్నాయని వాటిని మార్చి 31 నాటికి పూర్తిచేయనున్నట్లు తెలిపారు. సచివాలయాలలో మొదటి విడతలో నియామకాల తరువాత ఖాళీగా గల ఉద్యోగాలకు రెండవ విడత నియామక పరీక్షలు నిర్వహించడం జరిగిందని త్వరలోనే వాటి ఫలితాలు వెలువడుతాయన్నారు. కోవిడ్-19 వ్యాధి జిల్లాలో తగ్గు ముఖం పట్టిందని ప్రస్తుతం 6 లేక 7 శాతం కేసులు మాత్రమే నమోదవుతున్నాయని తెలిపారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో వ్యాధి వ్యాప్తి చెందుతున్నదని ప్రజలు తప్పని సరిగా మాస్కు ధరించాలని, జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో అనకాపల్లి ఆర్.డి.ఒ. సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

# జోన్ -1 లో పలు అభివృద్ధి పనులకు మంత్రి అవంతి శంకుస్థాపన



మధురవాడ, మహా విశాఖ జోన్ 1 పరిధిలో 5,6,7 వార్డులో పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు.పలు అభివృద్ధి పనులకు సుమారు 3 కోట్ల రూపాయల తొ శంకుస్థాపనలు చేశారు.అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి అవంతి మాట్లాడుతూ సిసి రోడ్లు, కల్వర్ట్ లు త్వరగా పూర్తిగా చేయలని సంబందిత అదికారులకు ఆదేశించారు.దేశానికే ఆదర్శంగా నిలిచిన వాలంటీర్ వ్యవస్థను మంత్రి కొనియాడారు.కార్యక్రమానికి వచ్చిన ప్రజలతో వాలంటీర్లకు చప్పట్లతో అభినందించారు. అలాగే సచివాలయ సిబ్బంది,అలాగే వాలంటీర్ వ్యవస్థ వచ్చి సంవత్సరం అయిందనీ,వారు కరోనా కష్ట సమయంలో కుడా దైర్యం తొ పనిచేసారని ఈ సందర్భంగా కోనియాడారు.ఆంధ్రప్రదేశ్ లో విశాఖ ను ఆర్దిక రాజదాని గా తయారు చేస్తున్నారు,అలాగే రాష్టం లో అన్ని జిల్లా లో కన్నా ఎక్కువ ఆదాయం వచ్చే జిల్లా విశాఖనే అని ఆయన అన్నారు.విశాఖ ని ఆర్దిక రాజదానిగానే కాక పరిపాలన రాజదాని చేయాలని సకల్పించారు.రాబోయే రోజుల్లో తెలంగాణ కు హైదరాబాదుల,ఆంద్రప్రదేశ్ కు విశాఖ తయారు అవుతుందని మంత్రి అవంతి తెలిపారు.కార్యక్రమంలో వైసిపి భీమిలి నియోజక వర్గ ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్, జోన్ వన్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, తాహశీల్దార్ నరసింహమూర్తి, వైసిపి 7వవార్డు అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు,మాజీ 5వ వార్డు కార్పొరేటర్ పోతిన హనుమంతరావు, 6వ వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, ఈ. ఎన్. ఎస్.చంద్రరావు, గుంటుబోయిన సంజీవ్ యాదవ్, పిళ్లా రమణబాబు, పోతిన ఎల్లాజి, పిళ్లా సత్యనారాయణ, వంకాయల మారుతిప్రసాద్, వాండ్రాసి రవికుమార్, 5వ వార్డు కార్పొరేటర్ అభ్యర్ది పోతిన సంధ్యా లావణ్య, కృష్ణమూర్తిపాత్రుడు, పిళ్లా సూరిబాబు, అల్లాడ లింగేశ్వరరావు, కుడితి రామారావు, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



# వైకాపానేత దామాపై ఎంపీ విజయసాయిరెడ్డికి ఫిర్యాదు



విజయసాయిరెడ్డికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

### - స్థలాన్ని నోక్కేసేందుకు కుట్రపన్నాడని అరోపణ
### - న్యాయం కోసం బాధితులు వైకాపా అధిస్థానానికి మొర

గాజువాక : తమ ఇంటి స్థలాన్ని నోక్కేసేందుకు వైకాపా నేత దామాసుబ్బారావు కుట్ర పన్నాడంటూ వైకాపా యంపి విజయసాయిరెడ్డికి బాధితకుటుంబం ఫిర్యాదు చేసింది. శనివారం నగరంలోని యం.పి విజయసాయిరెడ్డిని కలిసి సమస్యను వివరిస్తూ న్యాయం చేయలంటూ బాధితులు సత్యన్నారాయణ అన్నపూర్ణలు దంపతులు వినతి పత్రాన్ని అందజేసారు. బాధితులు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.... ఉక్కునగరం సెక్టార్11లో నివాసం ఉంటున్న సత్యన్నారాయణ అన్నపూర్ణ దంపతులు గాజువాక మండలం కూర్మన్నపాలెంలోగల మాతృశ్రీనగర్ హౌస్ బిల్గిండ్ సోసైటీ ఫేజ్-2లో ప్లాట్ నెం.78ను కీర్తిసాహు కృష్ణారావు నుంచి 2004లో అన్ని అనుమతులతో కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే పక్కనే ఉన్నటువంటి ప్లాట్ నెం.77యజమాని తన స్థలాన్ని డవలప్మెంటుకు ఇవ్వమని అడిగితే ఇవ్వనందుకు తనపై కక్షకట్టి తన స్థలాన్ని ఎలాగైన నోక్కేయ్యాలని మాతృశ్రీనగర్ హౌసింగ్ సోసైటీ ప్రతినిధి (గతంలో) దామాసుబ్బారావు కుట్రపన్నాడని ఆరోపించారు. సోసైటీ ప్రతినిదిగా ఉన్న దామా తన స్థలానికి అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసి, చివరకు తనకు తెలియకుండా 2012లో నకిలీ డాక్యుమెంట్లుతో పక్క ప్లాట్ యాజమానికి రెండో రిజిస్ట్రేషన్ చేసాడు. దీనిపై దామాను నిలదీయగా వేరేచోట స్థలాన్ని కేటాయిస్తామని బెదరింపులకు పాల్పడడంతో కోర్టును అశ్రయించగా కోర్టు తనకు అనుకూలంగా తీర్పు రావడంతో ఇంటినిర్మాణానికికి పూనకున్నట్లు తెలిపారు.

జీవియంసీ ప్లానింగ్ ప్రకారం ఇంటి నిర్మాణం చేపట్టామని, అయితే కక్షగట్టిన దామా జీవీయంసీ అధికారులతో కుమ్మక్కై తమను ఇల్లు కట్టుకోకుండా ఆపి అధికారులతో వేదింపులకు పాల్పడుతన్నట్లు వాపోయారు. ఈ విషయాన్ని గాజువాక ఎమ్మెల్యే నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా అధికారులకు ఎమ్మెల్యే న్యాయం చేయమని సూచించారని అయినా అధికారులు తమను ఇల్లు కట్టుకోకుండా ఎదో కొర్రివేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేసారు. దీని కంతటికి కారణం దామాయేనని నాలాగే ఎంతోమంది బాధితులున్నారని, బెదరింపులకు పాల్పడి కబ్జాలకు పాల్పడుతున్నాడని ఆవేదనలను వ్యక్తం చేసారు. దీనిపై ముఖ్యమంత్రికి వైకాపా అధినేత, యం.పి. విజయసాయిరెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**మాతృశ్రీనగర్ హౌస్ బిల్డింగ్ సోసైటీ ముసుగులో దందాలు......**

కూర్మన్నపాలెంలోని మాతృశ్రీనగర్ హౌస్ బిల్డింగ్ సోసైటీకి చెందిన వేల ఎకరాలను సోసైటీ సభ్యులకు చుక్కలు చూపిస్తూ, సోసైటీ ముసుగులో బినామీ పేరులతో దామా అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. అయినా తనకున్న పలుకుబడితో సోసైటీని గుప్పిట్లో పెట్టుకొని తన కారు డ్రైవర్నే సోసైటీ అద్యక్షుడుగా కొనసాగిస్తూ తెరవెనుక కబ్జాలకు తెరలేపుతూ.. కోట్లు మూటగట్టుకున్నట్లు ప్రచారంజోరుగా సాగుతుంది. ఓంగోలుజిల్లా రావినూకల గ్రామంలో ఒక సామాన్య కుటుంబం నుంచి విశాఖ వచ్చిన దామా 90వదశకంలో స్టీల్ప్లాంట్లో కోన్నాల్లు విధులు నిర్వహించి అనంతరం స్వచ్ఛంద విరమణచేసి సోసైటీ అద్యక్షుడు అవతారమెత్తి అక్రమాలతో కోట్లకు పడగెత్తినట్లు అరోపణఉంది. గతంలో వైకాపాలో కొనసాగిన దామా రెండేళ్ళక్రితం రౌడీషీటర్ గేదెలరాజు హత్యలో ముద్దాయిగామారి చిప్పకూడు తిన్న వార్త అప్పట్లో సంచలనం అయ్యింది. వైకాపాలో కొనసాగుతూ తెరవెనుక అధికారులను, నాయకులను తన గుప్పెట్లో పెట్టుకొని అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. ఒక హత్యకేసులో ముద్దాయి అయిన దామాకు వైకాపా కార్పోరేటర్గా సీటు కేటాయించడం, కార్పోరేటర్ అభ్యర్ధిగా బరిలో ఉండడం విశేషం.

అవినీతిరహిత పాలన అందిస్తామని, పార్టీ పేరు చెప్పి పబ్బం గడుపుకుంటూ పార్టీ పరువు తీసేవిధంగా ఏ నాయకుడున్న వారికి వేటు తప్పదని వైకాపా ఆదేశాలు ఉన్నవిషయం తెలిసిందే. ఇప్పటికే పార్టీ నాయలకు పేరుచెప్పి అక్రమణలకు పాల్పడ్డాడంటూ సీనియర్ నాయకులు కొయ్యప్రసాద్ రెడ్డిపై అధిస్థానం వేటు వేసిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయంలో అధిస్తానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

## గాల్వాన్ వద్ద నూతన
# యుద్ధ స్మారకం



ఢిల్లీ : చైనా సైనికులతో జరిగిన బహాబాహీ ఘర్షణలో అమరులైన 20 మంది భారత సైనికుల స్మృత్యర్థం నూతన యుద్ధ స్మారకాన్ని నిర్మించారు. లడఖ్లోని వ్యూహాత్మక రహదారి దుర్బాక్-శ్యోక్-దౌలత్ బేగ్ ఓల్డీలోని కేఎమ్ -120 పోస్ట్ సమీపంలో ఈ స్మారకాన్ని నిర్మించారు. స్మారక చిహ్నంపై 20 మంది సైనికుల పేర్లు అదేవిధంగా జూన్ 15 నాటి ఆపరేషన్ వివరాలను పొందుపరిచారు. స్మారక గోడపై ఇలా లిఖించబడి ఉంది. 15 జూన్, 2020న గాల్వాన్ లోయ వద్ద కల్నల్ బి సంతోష్ బాబు కమాండింగ్ ఆఫీసర్ నేతృత్వంలోని 16 బిహార్ క్విక్ రియాక్షన్ ఫోర్స్ చైనా దళాలను వై నాలా నుంచి విజయవంతంగా తొలగించి పీపీ 14కు చేరుకుంది. అక్కడ భారత సైనికులకు, పీఎల్ఏ దళాల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఇది బాహాబాహీ ఘర్షణకు దారితీసి భారీ ప్రాణనష్టం కలిగించింది. ఇరవై "గాలంట్స్ ఆఫ్ గాల్వన్" బలిదానం సాధించింది అని పేర్కొంది. ఈ ఘర్షణలో చైనా సైన్యం ఎక్కువ ప్రాణనష్టానికి గురైందని చెబుతున్నప్పటికీ చైనా దాని గురించి ఎటువంటి వివరాలను వెల్లడించలేదు.





*మాజీ మేయర్ సబ్బం హరి నివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. సీతమ్మధారలో సబ్బం హరి ఇంటి వద్ద ఉన్న కార్యాలయాన్ని జీవీఎంసీ తొలగించారు. ఇంటిని ఆనుకుని ఉన్న టాయిలెట్ను, ఆనుకొని ఉన్న జివిఎంసి పరిధిలోని గోడను తొలగించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కూల్చడంపై సబ్బం హరి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకు కూల్చుతున్నారో అధికారులు చెప్పడం లేదని అన్నారు. కూల్చివేతకు కారణాల్ని ఓ కాగితంపై రాసివ్వాలంటే... స్పందించడం లేదని తెలిపారు.తాను ఎటువంటి అక్రమాలకు తావు ఇవ్వనని హరి స్పష్టం చేశారు, గొంతు నొక్కాలని చూస్తే అది ఈ జన్మలో సాధ్యం కాదని అన్నారు.*

## దేశంలో లక్ష దాటిన
# కరోనా మృతులు

న్యూఢిల్లీ: దేశంలో కరోనా మృతుల సంఖ్య లక్ష దాటింది. గత నెల రోజులుగా ప్రతిరోజూ వెయ్యికి పైగా కరోనా బాధితులు మరణిస్తున్నారు. నిన్న ఉదయం నుంచి ఈరోజు ఉదయం వరకు కొత్తగా 1069 మంది మృతిచెందారు. దీంతో దేశంలో ఇప్పటివరకు కరోనా వల్ల లక్షా 842 మంది చనిపోయారు.

దేశవ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో కొత్తగా 79,476 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. దీంతో మొత్తం కరోనా కేసుల సంఖ్య 64,73,545కి చేరింది. ఇందులో 9,44,996 కేసులు యాక్టివ్గా ఉండగా, మరో 54,27,707 మంది బాధితులు కరోనా నుంచి కోలుకుని ఇంటికి చేరారని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది.

దేశంలోని 25 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో గత వారం రోజుల్లో కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య తగ్గిందని తెలిపింది. ప్రతిరోజు అత్యధిక సంఖ్యలో కరోనా బాధితులు కోలుకుంటుండటంతో యాక్టివ్ కేసులు తగ్గుతూ వస్తున్నాయని తెలిపింది. నిన్న నమోదైన కేసుల్లో పది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోనే 76.62 శాతం యాక్టివ్ కేసులు ఉన్నాయని వెల్లడించింది. మహారాష్ట్రలో అత్యధికంగా 2,61,313 మంది కరోనా బాధితులు చికిత్స పొందుతున్నారని పేర్కొంది.

దేశంలో అక్టోబర్ 2 వరకు మొత్తం 7,78,50,403 నమూనాలను పరీక్షించామని భారతీయ వైద్య పరిశోధనా మండలి (ఐసీఎమ్మార్) ప్రకటించింది. నిన్న ఒక్కరోజే 11,32,675 మందికి కరోనా పరీక్షలు నిర్వహించామని తెలిపింది.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com